



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 297 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : కాకినాడ గురువారం 3 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :297 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 3 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ఏడాది కాలంగా ఇదే మా పాలసీ

- కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన
- దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ
- ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు
- స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు
- విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమై న హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని వివరాలు 2లో..

## బానిసగాబతకడం కన్నా జైలులోని చీకటి గదే మేలు



- పాక్ పాలకులపై మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తీవ్రస్థాయిలో ధ్వజం
- బానిసత్వం కంటే జైల్లో ఉండటానికే ఇష్టపడతానని వ్యాఖ్య
- జులై 6 నుంచి నిరసనలు చేపట్టాలని మద్దతుదారులకు పిలుపు
- 26వ రాజ్యాంగ సవరణ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిందని ఆరోపణ
- ఆర్మీ చీఫ్, న్యాయవ్యవస్థ పైనా తీవ్ర విమర్శలు చేసిన ఇమ్రాన్

వివరాలు 2లో..

## ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి.. రైతులకు అండగా నిలుస్తాం

- లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్
- రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస
- కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా వివరాలు 2లో.. తెలిపారు.

## చంద్రబాబును కాపాడాలి.. కేసీఆర్ ను తిట్టాలి.. ఇదే రేవంత్ రెడ్డి పని

- కేసీఆర్ ను తిట్టడమే రేవంత్ లక్ష్యమన్న గంగుల
- బనకచర్లపై పాత పాటే పాడారని ఎద్దేవా
- కేసీఆర్ గోదావరి జలాలు వాడుకోమని చెప్పడం బనకచర్లకు అనుమతి ఇచ్చినట్టు ఎలా అవుతుందని ప్రశ్న



**పెన్ పవర్ డెస్క్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఇచ్చిన పవర్ పా యింట్ ప్రజెంటేషన్ (పీపీపీ) ఒక ప్రహసనమని, అందులో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. కేవలం వివరాలు 2లో..

## జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన బైరెడ్డి శబరి



- చిల్లర రాజకీయాలతో పాదయాత్ర చేస్తే జనం చెప్పులతో కొడతారన్న శబరి
- వైసీపీ రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు
- కదిరిలో సీబీఐ దాడులపై వైసీపీ సమాధానం చెప్పాలన్న ఎమ్మెల్యే కందికుంట

వివరాలు 2లో..

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

- కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ తీర్పు
- గతేడాది దేశం విడిచి వెళ్లిన తర్వాత హసీనాకు ఇదే తొలి శిక్ష
- మానవ హననం కేసులోనూ తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న హసీనా

**పెన్ పవర్ డెస్క్:**బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ఆమెను దోషిగా తేల్చిన బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ), బుధవారం ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. దాదాపు ఏడాది క్రితం దేశంలో తీవ్ర నిరసనల మధ్య ఆమె ప్రభుత్వం కూలిపోయి, దేశం విడిచి వెళ్లిన తర్వాత ఒక కేసులో ఆమెకు శిక్ష పడటం ఇదే మొదటిసారి.ఢాకా ట్రిబ్యూన్ పత్రిక కథనం ప్రకారం, జస్టిస్ ఎండీ గోలాం మొర్తజా మొజుందర్ వివరాలు 2లో..



## హిమాచల్‌లో జల విలయం.. 51 మంది మృతి.. రెడ్ అలర్ట్ జారీ!

- హిమాచల్ ప్రదేశ్‌ను ముంచెత్తుతున్న భారీ వర్షాలు, వరదలు
- జూన్ 20 నుంచి ఇప్పటివరకు ప్రాణాలు కోల్పోయిన 51 మంది
- వరద సంబంధిత ఘటనల్లో మరో 22 మంది గల్లంతు
- ఉగ్రరూపం దాల్చిన బియాస్ నది, పలు జిల్లాల్లో రెడ్ అలర్ట్
- మండీ జిల్లాలోనే అత్యధికంగా 10 మంది మృతి



**పెన్ పవర్ డెస్క్:**హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం భారీ వర్షాలు, ఆకస్మిక వరదలతో అతలాకుతలమవుతోంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వానలకు జనజీవనం స్తంభించిపోయింది. ప్రకృతి సృష్టిస్తున్న ఈ బీభత్సానికి ఇప్పటివరకు 51 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 22 మంది గల్లంతయ్యారని అధికారులు అధికారికంగా ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో భారత వాతావరణ శాఖ (%×వీణ%) రెడ్ అలర్ట్ జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ వివరాలు 2లో.. ఎమర్జెన్సీ

## బీఆర్ఎస్ లో అంతర్గత పోరు ఉంది

- హరీశ్ రావును ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ పై పయ్యావుల కేశవ్ విమర్శలు
- ఉనికి కోసం హరీశ్ రావు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని వ్యాఖ్య
- అనవసర వివాదాలు సృష్టించవద్దని హితవు



**పెన్ పవర్ డెస్క్:**బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని బీఆర్ఎస్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే తెరపైకి తెచ్చిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ లో నెలకొన్న అంతర్గత పోరులో భాగంగానే కొందరు నేతలు తమ ఉనికిని కాపాడుకోవడానికి ఈ వివాదాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు వివరాలు 2లో.. చేశారు. బనకచర్ల

## విదేశాల్లో మెడికల్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయిస్తారా?

- వైద్య విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దంటూ ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక
- విదేశీ వైద్య విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయించడం దారుణమని ఆగ్రహం
- పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆరోపణ
- ప్రైవేట్ కాలేజీలకు లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వ కుట్ర అని వివరణ
- తాము తెచ్చిన మెడికల్ కాలేజీలను టీడీపీ అడ్డుకుంటోందని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విదేశాల్లో వైద్య విద్యను పూర్తిచేసిన విద్యార్థుల పట్ల దారుణంగా వ్యవహరిస్తోందని, వారిపై పోలీసులతో దాడులు చేయించడం దుర్మార్గమని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా వివరాలు 2లో.. ఆయన

## ఏపీ కేడర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా!

- సర్వీస్ ఉండగానే ఐపీఎస్‌కు గుడ్ బై చెప్పిన సిద్ధార్థ్ కౌశల్
- డీజీపీకి రాజీనామా లేఖ పంపిన ఐపీఎస్ అధికారి
- వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా చేశానని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ తన సర్వీసుకు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రెండు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో అందించిన సేవలకు ఆయన ముగింపు పలికారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని, ఎలాంటి ఒత్తిళ్లు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.చాలాకాలంగా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం వివరాలు 2లో.. తీసుకున్నానని

## నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం... దేశం దాటిస్తాం



**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తీవ్రమైన నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను కూడా దేశం నుంచి బహిష్కరించాలనే కొత్త ఆలోచనను ఆయన తాజాగా బయటపెట్టారు. అయితే, ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లోరిడా ఎవర్గ్లేడ్స్‌లోని వలసదారుల నిర్బంధ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. అమెరికా వివరాలు 2లో..

- తీవ్ర నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను దేశం నుంచి బహిష్కరించాలని ట్రంప్ ప్రతిపాదన
- ఫ్లోరిడాలోని వలసదారుల నిర్బంధ కేంద్రంలో సంచలన వ్యాఖ్యలు
- దేశంలో పుట్టినవారికైనా, పౌరసత్వం పొందినవారికైనా ఇది వర్తిస్తుందని వ్యాఖ్య
- దీనిపై చట్టపరమైన స్పష్టత లేదని స్వయంగా అంగీకారం
- ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమని న్యాయ నిపుణుల హెచ్చరిక
- కొన్ని నేరాలకు పాల్పడిన సహజ పౌరుల పౌరసత్వం రద్దుకు ఇప్పటికే చర్యలు

## ఎడిటర్ వ్యూ

# నిర్ణయం ఆలస్యమా? ‘

బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. అయితే పార్టీ కేంద్ర నాయకత్వం మాత్రం ఇంకా రాజీనామాను ఆమోదించలేదు. రాజీనామా విషయంలోనిర్ణయం తీసుకునేందుకు మరికొంత సమయం తీసుకునే అవకాశముందని తెలిసింది. దీంతో పాటు రాజాసింగ్ ను ఖచ్చితంగా పార్టీ కేంద్ర నాయకత్వం వదులుకోదన్న వాదన కూడా వినపడుతుంది. కరడు గట్టిన హిందుత్వవాదిగా తెలంగాణలో అందరూ ఓడిపోయినా ఒకే ఒక్కడు బీజేపీ నుంచి గెలిచి చరిత్ర సృష్టించార. మూడు సార్ల నుంచి గెలిచిన రాజాసింగ్ ను పార్టీ అంత సులువుగా వదులుకోదన్నది పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. రాజాసింగ్ పై గతంలో సస్పెన్షన్ విధించినా తర్వాత ఎత్తివేసి పార్టీలోకి తీసుకున్న విషయాన్ని గుర్తుచేస్తున్నారు.

**ఆవేశంతో రాజీనామా చేశారని..**

పార్టీ అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వేయనివ్వలేదని ఆయన తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపారు. అయితే రాష్ట్ర నాయకత్వం మాత్రం రాజాసింగ్ రాజీనామా లేఖను పార్టీ జాతీయ నాయకత్వానికి పంపింది. గోషామహల్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ తనకు పార్టీలో ప్రాధాన్యత లభించడం లేదని భావిస్తున్నారు. అందుకే ఆయన ఫ్రస్టేషన్ కు గురయి ఆవేశంగా రాజీనామా లేఖను సమర్పించి ఉండవచ్చని అంటున్నారు. కొంత సమయం ఇస్తే ఆయన కూడా సర్దుకుపోతారని భావించి నిర్ణయంలో కొంత సమయం తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

**ఖచ్చితంగా గెలిచే సీటును...**

ఖచ్చితంగా బీజేపీ ఖాతాలో పడే సీటు గోషామహల్. అక్కడ నుంచి గెలిచిన రాజాసింగ్ ను దూరం చేసుకుంటే మంచిది కాదని కేంద్ర నాయకత్వం కూడా ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇటు రాజాసింగ్ కూడా రాజీనామా చేసిన రోజు కంటే తర్వాత కొంత దిగి వచ్చినట్లే కనపడుతుంది. పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయం మేరకు నడచుకుంటానని ఆయన చెబుతున్నారు. పార్టీ జాతీయ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తనకు పరవాలేదని, తాను రాష్ట్రంలో ఏ పార్టీలోకి వెళ్లనని, తనకు బీఆర్ఎస్, కాంగ్రెస్ సిద్ధాంతాలు పడవని చెబుతున్నారు. మహారాష్ట్ర రాజకీయాలకు వెళ్లిపోతానని అంటున్నారు. అక్కడ శివసేనలో చేరే అవకాశాలున్నాయని అంటున్నా రాజాసింగ్ పై చర్యలు ఉండబోవన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# బీఆర్ఎస్ లో అంతర్గత పోరు ఉంది

- మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేస్తున్న విమర్శల వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని పయ్యావుల అన్నారు. “బీఆర్ఎస్ లో అంతర్గత సమస్యలు నడుస్తున్నాయి. అందులో భాగంగానే హరీశ్ రావు తన ఉనికిని చాటుకోవడానికి బనకచర్ల అంశాన్ని వాడుకుంటున్నారు. ఇది పూర్తిగా ఆయన సృష్టిస్తున్న రాజకీయ డ్రామా. మిగతా నేతలు కూడా ఆయన ట్రాప్‌లో పడి మాట్లాడుతున్నారు” అని పయ్యావుల వివరించారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్కడా స్పందించకపోవడాన్ని ఆయన ప్రస్తావిస్తూ, ఇది వారి అంతర్గత గొడవేనని స్పష్టం చేశారు.

బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి నష్టమూ వాటిల్లదని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. “కిందకు వృథాగా పోయే నీటిని మాత్రమే వాడుకుంటున్నాం. దీనివల్ల ఎగువ రాష్ట్రాలకు ఏమాత్రం ఇబ్బంది ఉండదు. ఈ విషయం తెలిసి కూడా కేవలం రాజకీయ ఉద్దేశాలతోనే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు” అని ఆయన అన్నారు.గతంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను కూడా పయ్యావుల ఈ సందర్భంగా గుర్తుచేశారు. “రాయలసీమకు గోదావరి జలాలు రావాలని గతంలో కేసీఆర్ స్వయంగా చెప్పలేదా?” అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇప్పుడు ఆయన పార్టీ నేతలే అందుకు విరుద్ధంగా మాట్లాడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పయ్యావుల విమర్శించారు. అనవసర వివాదాలు సృష్టించి రెండు రాష్ట్రాల మధ్య అపోహలు పెంచవద్దని ఆయన హితవు పలికారు.

# ఏపీ కేడర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా!

- మొదటి పేజీ తరువాయి

సిద్ధార్థ్ కౌశల్ తన ప్రకటనలో తెలిపారు. తన భవిష్యత్ జీవిత లక్ష్యాలకు, కుటుంబ సభ్యుల ఆకాంక్షలకు అనుగుణంగానే సర్వీసు నుంచి వైదొలగుతున్నట్లు వివరించారు. కొన్ని మీడియా మాధ్యమాల్లో వస్తున్నట్లుగా వేధింపులు లేదా బాహ్య ఒత్తిళ్ల కారణంగా తాను రాజీనామా చేశానన్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. “ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి. నా నిర్ణయం పూర్తిగా స్వతంత్రమైనది, వ్యక్తిగతమైనది, స్వచ్ఛందమైనది” అని ఆయన స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నానని కౌశల్ పేర్కొన్నారు. “ఐపీఎస్ అధికారిగా పనిచేయడం నా జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన, విలువైన ప్రయాణం. నేను ఈ రాష్ట్రాన్ని ఎప్పుడూ నా సొంతిల్లుగానే భావించాను. ఇక్కడి ప్రజలు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానంలో ఉంటారు” అని ఆయన అన్నారు. తన వృత్తి జీవితంలో తనకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, సీనియర్ అధికారులకు, సహోద్యోగులకు, సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. “మీ మద్దతు, విశ్వాసమే నన్ను ఒక అధికారిగా, వ్యక్తిగా తీర్చిదిద్దాయి” అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ కొత్త మార్గాల్లో సమాజానికి సేవ చేస్తానని సిద్ధార్థ్ కౌశల్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సిద్ధార్థ్ కౌశల్, గతంలో కృష్ణా, ప్రకాశం, వైస్సార్ కడప జిల్లాల ఎస్పీగా, రాష్ట్ర లా అండ్ ఆర్డర్ ఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన తన అధికారిక ప్రకటనలో భవిష్యత్ ప్రణాళికల గురించి ఏమీ ప్రస్తావించనప్పటికీ, ఢిల్లీ కేంద్రంగా ఒక కార్పొరేట్ సంస్థలో చేరవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు.

# బానిసగాబతకడం కన్నా జైలులోని చీకటి గదే మేలు

పాకిస్థాన్ పాలకులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, వారి బానిసత్వంలో మగ్గిపోవడం కంటే జైలులోని చీకటి గదిలో జీవించడానికే తాను ఇష్టపడతానని మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జైలు జీవితం గడుపుతున్న ఆయన, ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన చట్ట సవరణలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నిరంకుశ పాలకులపై దేశవ్యాప్తంగా పోరాటం చేయాలని తన పార్టీ కార్యకర్తలకు, మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా ఓ సందేశాన్ని విడుదల చేశారు. పాకిస్థాన్ ప్రభుత్వం ఇటీవల చేసిన 26వ రాజ్యాంగ సవరణ ప్రజాస్వామ్య మూలాలను దెబ్బతీసిందని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. “ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు, చట్టబద్ధమైన పాలన, నైతిక విలువలు, మీడియా స్వేచ్ఛ అనేవి నాలుగు ముఖ్యమైన స్తంభాలు. కానీ తాజా సవరణ వీటన్నింటినీ నాశనం చేసింది. ఈ నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా జులై 6వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా పోరాడాలని పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను” అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తన సందేశాలు ప్రజలకు చేరకుండా అన్ని విధాలుగా అడ్డుకుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై కూడా ఇమ్రాన్ ఖాన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. “ఒక నియంత అధికారంలోకి వస్తే ఓట్లతో పని ఉండదు. తన ఇష్టానుసారం ప్రయోగాలు చేస్తూ పాలన సాగిస్తాడు” అని పరోక్షంగా విమర్శించారు. దేశ న్యాయవ్యవస్థపైనా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. న్యాయస్థానాల్లో ‘ఎంపిక చేసిన’ న్యాయమూర్తులే ఉన్నారని, స్వతంత్రంగా వ్యవహరించే వారికి శక్తి లేకుండా పోయిందని అన్నారు. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ కనుమరుగైందని, నిజాయతీగా పనిచేసే జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు.

# ఏడాది కాలంగా ఇదే మా పాలసీ

- మొదటి పేజీ తరువాయి

సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు.

‘స్వర్ణ కుప్పం’ ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా మహిళల కోసం ‘దీపం 2.0’ పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన ‘దీపం’ పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు ‘దీపం 2.0’ ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

# నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం... దేశం దాటిస్తాం

- మొదటి పేజీ తరువాయి

పౌరసత్వం పొందిన కొందరు తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. “వారు మన దేశానికి కొత్త కాదు, చాలా కాలంగా ఇక్కడే ఉంటున్నారు. వారిలో చాలామంది ఇక్కడే పుట్టారు. నిజం చెప్పాలంటే, వాళ్లను కూడా ఇక్కడి నుంచి తరిమికొట్టాలని నేను భావిస్తున్నాను. బహుశా ఇదే మా తదుపరి పని కావచ్చు” అని ఏబీసీ న్యూస్ కథనం ప్రకారం ట్రంప్ వ్యాఖ్యానించారు.అయితే, తన ప్రతిపాదనకు చట్టపరమైన వెసులుబాటు ఉందో లేదో తనకు కచ్చితంగా తెలియదని ట్రంప్ అంగీకరించడం గమనార్హం. “చట్టపరంగా మాకు ఆ హక్కు ఉందో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ ఆ అధికారం ఉంటే మాత్రం, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఆ పని చేస్తాను. ప్రస్తుతం దానిపైనే మేం దృష్టి సారించాం” అని ఆయన స్పష్టం చేశారు.

ట్రంప్ వ్యాఖ్యలకు కొన్ని వారాల ముందే, ఆయన నియమించిన సహాయ అటార్నీ జనరల్ బ్రెట్ షుమేట్ ఒక మెమో జారీ చేశారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉన్న కేసుల్లో పౌరసత్వం రద్దు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన యూఎస్ అటార్నీలను ప్రోత్సహించారు. ముఖ్యంగా వేధింపులు, యుద్ధ నేరాలు, మానవ అక్రమ రవాణా, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని లక్ష్యంగా చేసుకోవాలని ఆ మెమోలో పేర్కొన్నారు.

మరోవైపు, నేరాలకు పాల్పడ్డారనే కారణంతో, అమెరికా గడ్డపై సహజంగా జన్మించిన లేదా సహజ పౌరసత్వం పొందిన వారిని దేశం నుంచి బహిష్కరించడం రాజ్యాంగంలోని ఎనిమిదో సవరణను ఉల్లంఘించడమే అవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్రూరమైన, అసాధారణ శిక్షలను ఈ సవరణ నిషేధిస్తుందని వారు గుర్తు చేస్తున్నారు.

వర్జీనియా యూనివర్సిటీకి చెందిన న్యాయశాస్త్ర ప్రొఫెసర్ అమండా ఫ్రాస్ట్ మాట్లాడుతూ, “పౌరసత్వం పొందే ప్రక్రియలో మోసానికి పాల్పడటం లేదా దేశద్రోహం వంటి నిర్దిష్ట సందర్భాల్లో మాత్రమే సహజ పౌరుల హోదాను రద్దు చేయగలరు. అంతేకానీ, సంబంధం లేని నేరాలను కారణంగా చూపి ఒకరి పౌరసత్వాన్ని రద్దు చేసి, వారిని దేశం నుంచి బహిష్కరించడం కుదరదు” అని ఏబీసీ న్యూస్‌కు వివరించారు. ట్రంప్ సందర్శించిన ఈ నిర్బంధ కేంద్రాన్ని, కఠిన వలస విధానాల కారణంగా విమర్శకులు ‘అలిగేటర్ అల్కాట్రాజ్’ అని పిలుస్తుండగా, ట్రంప్ మాత్రం ఆ వివాదాన్ని పట్టించుకోకుండా తన పర్యటనను పూర్తి చేశారు.

# జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన బైరెడ్డి శబరి

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్.. వైసీపీ విధానాలపై, జగన్‌పై వేర్వేరు కార్యక్రమాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామంలో నిర్వహించిన ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమంలో ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. “గడిచిన ఐదేళ్లలో ప్రజలకు ఏం చేశారో చెప్పాలి. అది చేయకుండా చిల్లర రాజకీయాలతో పాదయాత్ర అంటూ వస్తే ప్రజలే చెప్పులతో కొడతారు” అని జగన్‌ను ఉద్దేశించి తీవ్రంగా హెచ్చరించారు.

జగన్ ఐదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని, తమ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే చేసి చూపించిందని శబరి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ కూడా పాల్గొన్నారు.మరోవైపు, శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కూడా వైసీపీపై విమర్శలు చేశారు. స్థానికంగా జరిగిన ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కదిరిలో వైసీపీ నేతలపై జరుగుతున్న సీబీఐ దాడుల గురించి ప్రస్తావించారు. “దేశవ్యాప్తంగా 33 ప్రాంతాల్లో సీబీఐ సోదాలు చేస్తుంటే, అందులో కదిరి వైసీపీ నేతలు ఉండటం సిగ్గుచేటు” అని ఆయన ఎద్దేవా చేశారు.

# విదేశాల్లో మెడికల్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయిస్తారా?

- మొదటి పేజీ తరువాయి

స్పంది స్తూ, ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఇది దౌర్భాగ్యపు ప్రభుత్వం కాదా అని ప్రశ్నిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.

**పీఆర్ నంబర్ల జారీలో ఎందుకింత జాప్యం?**

విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసిన విద్యార్థులు, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాల ప్రకారం ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ (ఎఫ్ఎంజీ) పరీక్షలో ఉత్తీర్ణులై, రాష్ట్రంలోనే ఇంటర్న్‌షిప్ కూడా పూర్తిచేశారని జగన్ గుర్తుచేశారు. అయినప్పటికీ, వారికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) నంబర్ ఇవ్వకుండా ప్రభుత్వం ఎందుకు వేధిస్తోందని నిలదీశారు. ఇది కేవలం ఒక లాంఛనమే అయినా, దాన్ని కూడా పూర్తిచేయకుండా వారిని ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించినందుకు విద్యార్థులపై దాడులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**ప్రైవేట్ కాలేజీల కోసమే కుట్ర అని ఆరోపణ**

గత ఏడాది కాలంగా ప్రభుత్వం ఈ విద్యార్థుల పట్ల వివక్ష చూపుతోందని జగన్ ఆరోపించారు. ఇంటర్న్‌షిప్ పేరుతో వారిచేత వెట్టిచాకిరి చేయించుకుంటూ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లాభం చేకూర్చేందుకే ఉద్దేశపూర్వకంగా పీఆర్ నంబర్లు ఇవ్వడంలేదని విమర్శించారు. తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి పిల్లలను డాక్టర్లుగా చూడాలని విదేశాలకు పంపిస్తే, ప్రభుత్వం వారిని అంటరానివారిగా చూస్తూ కెరీర్‌ను నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విద్యార్థులను నిరుత్సాహపరిచే కుట్రలో భాగమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

**మెడికల్ కాలేజీల అంశంపైనా విమర్శలు**

రాష్ట్ర విద్యార్థులు విదేశాలకు వెళ్లే అవసరం లేకుండా, తమ ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని జగన్ తెలిపారు. వాటి ద్వారా 2,550 సీట్లు అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను ప్రారంభించి, ఐదు కాలేజీలను కూడా మొదలుపెట్టామని గుర్తుచేశారు. మిగిలిన కాలేజీలు పూర్తిచేసే దశలో ఉండగా, అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం వాటిని పూర్తిగా అడ్డుకుందని ఆరోపించారు. దేశ చరిత్రలోనే... కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సీట్లను వద్దని చెప్పిన ఏకైక ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమని, పులివెందుల మెడికల్ కాలేజీకి కేటాయించిన సీట్లను కూడా వద్దంటూ ఎన్ఎంసీకి లేఖ రాశారని విమర్శించారు. అవినీతి, స్కామ్‌ల కోసం ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు.

**తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్**

కష్టపడి చదివి వచ్చిన విద్యార్థులను అడిగినందుకు పోలీస్ స్టేషన్లలో పెట్టించడం దారుణమని జగన్ అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ప్రభుత్వానికి ఇంత పగ ఎందుకని ప్రశ్నించారు. ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారికి వెంటనే రిలీవింగ్ ఆర్డర్లు ఇచ్చి, ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్లను తక్షణమే జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష

- మొదటి పేజీ తరువాయి

నేతృత్వంలోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్-1కు చెందిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ సంచలన తీర్పును వెలువరించింది. ఇదే కేసులో సంబంధం ఉన్న గైబంధా ప్రాంతానికి చెందిన షకీల్ ఆకంద్ బుల్బుల్‌కు కూడా రెండు నెలల జైలు శిక్ష విధించినట్లు ట్రైబ్యునల్ స్పష్టం చేసింది.షేక్ హసీనా ప్రస్తుతం కేవలం కోర్టు ధిక్కరణ కేసులోనే కాకుండా, అంతకంటే తీవ్రమైన ఆరోపణలను కూడా ఎదుర్కొంటున్నారు. గత ఏడాది తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన భారీ నిరసనల సమయంలో అమానవీయ రీతిలో నేరాలకు పాల్పడ్డారంటూ ఆమెపై అధికారికంగా అభియోగాలు నమోదయ్యాయి. నిరసనకారులపై షేక్ హసీనా ‘పద్ధతి ప్రకారం దాడులు’ చేయించారని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తాజుల్ ఇస్లాం ఆరోపించారు.ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదిక ప్రకారం, 2024 జూలై 15 నుంచి ఆగస్టు 15 మధ్య జరిగిన ఆ హింసాత్మక ఘటనల్లో సుమారు 1,400 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. అయితే, తనపై మోపిన అన్ని ఆరోపణలను షేక్ హసీనా మొదటి నుంచి ఖండిస్తూ వస్తున్నారు. ఈ ఆరోపణలపై వాదనలు వినిపిస్తామని ఆమె తరఫు న్యాయవాది అమీర్ హుస్సేన్ మీడియాకు తెలిపారు.

# ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి.. రైతులకు అండగా నిలుస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు. రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# చంద్రబాబును కాపాడాలి.. కేసీఆర్ ను తిట్టాలి.. ఇదే రేవంత్ రెడ్డి పని

- మొదటి పేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి కేసీ ఆర్‌ను నిందించడం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కాపాడటమే రేవంత్ పని అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

బనకచర్ల ప్రాజెక్టుపై ప్రభుత్వం యుద్ధం ప్రకటిస్తుందని ఆశిస్తే, అందుకు భిన్నంగా పాత పాటనే పాడారని గంగుల ఎద్దేవా చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరుతో లక్షల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు వాస్తవాలను బయటపెట్టి, ప్రభుత్వాన్ని నిద్రలేపారని అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం లేఖ రాయడంతోనే సరిపెట్టారని, సమస్య తీవ్రతను కేంద్రానికి వివరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. “ప్రభుత్వం వద్ద సరైన సమాచారం లేదు. ఎంతసేపూ రోజా రొయ్యల పులుసు గురించి మాట్లాడటం తప్ప రేవంత్, ఉత్తమ్‌లకు విషయంపై పట్టు లేదు” అని గంగుల వ్యాఖ్యానించారు. కేసీఆర్ గోదావరి జలాలు వాడుకోమని చెప్పడం బనకచర్లకు అనుమతి ఇచ్చినట్టు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బనకచర్ల అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం వెంటనే అసెంబ్లీని సమావేశపరచాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, “వచ్చే సోమవారమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలి. మా తరఫున హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి లేదా మరెవరైనా ప్రజెంటేషన్ ఇవ్వాలి” అని సవాల్ విసిరారు. బనకచర్లకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు నిరాకరించడం బీఆర్ఎస్ సాధించిన విజయమని, ప్రాజెక్టు పూర్తిగా ఆగిపోయే వరకు తమ పోరాటం కొనసాగుతుందని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టాలని రేవంత్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ఫలించవని పేర్కొన్నారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, రేవంత్ రెడ్డికి బనకచర్ల ప్రాజెక్టు కన్నా కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకోవడమే ముఖ్యమైందని అన్నారు. గోదావరి ట్రిబ్యునల్ ద్వారా ఏపీకి అదనపు నీటి కేటాయింపులు సాధించుకునేందుకే చంద్రబాబు బనకచర్ల పథకానికి రూపకల్పన చేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లడం లేదని ఆయన నిలదీశారు. ఈ సమావేశంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ కె. సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్‌లో జల విలయం.. 51 మంది మృతి.. రెడ్ అలర్ట్ జారీ!

- మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ సెంటర్ ఈ విపత్తుపై ఒక నివేదికను విడుదల చేసింది. జూన్ 20 నుంచి జూలై 2వ తేదీ వరకు జరిగిన నష్టాన్ని ఈ నివేదికలో పొందుపరిచింది. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్ష సంబంధిత ప్రమాదాల కారణంగా రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఈ మరణాలు సంభవించాయని తెలిపింది. ఈ ఘటనల్లో సుమారు 103 మంది గాయపడినట్లు నివేదిక వెల్లడించింది. అత్యధికంగా మండీ జిల్లాలో 10 మంది చనిపోయారని తెలిపింది.

భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని ప్రధాన నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా మండీ జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దీంతో అనేక లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. చండీగఢ్-మనాలీ జాతీయ రహదారిపై పలుచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ముందుజాగ్రత్త చర్యగా మండీ, సిర్మౌర్ జిల్లాల్లో సుమారు 250కి పైగా రహదారులను అధికారులు మూసివేశారు. పలు జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. వరదల కారణంగా 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 మంచినీటి సరఫరా పథకాలు దెబ్బతిన్నాయని, దీంతో విద్యుత్, నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు ముమ్మరం చేశాయి.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

## పాపికొండల విహార యాత్రకు తాత్కాలిక విరామం...

**- గోదావరి వరద ఉద్ధృతితో జలవనరులశాఖ ఆదేశాలు**



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై2 :** దేవీపట్నం మండలంలో గోదావరి నదిపై నిర్వహించే పాపికొండల విహారయాత్రకు తాత్కాలికంగా బ్రేక్ పడింది.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి పోచమ్మ తల్లి ఆలయం సమీపంలోని బోటింగ్ పాయింట్ వద్ద గోదావరి నదిలో వరద ఉద్ధృతి పెరగడంతో జలవనరులశాఖ ఈ యాత్రను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల వర్షాలు పెరగడంతో గోదావరిలో నీటిమట్టం స్థిరంగా పెరుగుతోంది.ప్రయాణికుల భద్రత దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యగా యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పాపికొండల యాత్రను మళ్లీ ఎప్పుడు ప్రారంభిస్తారన్న విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు.ప్రస్తుతం గోదావరి పరివాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో నదిలో వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశముందని హెచ్చరికలు జారీయ్యాయి. దీంతో యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.




# ఒక విద్యార్థి.. ఒక టీచర్.. ఇద్దరు ఆయాలు...







**ఆ ప్రాంగణంలో మూడు విద్యా భవనాలు....**

**విద్యార్థులు ఆటలాడేందుకు క్రీడామైదానం కూడా ఉంది**

**కాజులూరు, పెన్ పవర్, జూలై2 :** మొన్నటి వరకు ఆ స్కూల్ మండల పరిష త్ ప్రాథమిక పాఠశాలగా ఉండేది.ఈ పాఠశాలలో ఆ గ్రామ ఓటర్లు అంతా ఎన్నికల వస్తే అదే స్కూల్ పోలింగ్ కేంద్రంగా ఇప్పటికీ ఉపయోగిస్తున్నారు. గ్రామంలో ఉన్న వాటర్ అంతా కూడా నీ స్ ఈ స్కూల్లోనే ఓట్లు వేయవలసి వస్తుంది.వైసీపీ ప్రభుత్వంలో 45 నుండి 50 వరకు విద్యార్థులు ఉండేవారు. వారికి బోధించేందుకు ఇద్దరు ఉపాధ్యాయులు కూడా ఉండేవారు. ఇదిలా ఉంటే నాటి వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలను దగ్గరలో ఉన్న హై స్కూల్ కు మిర్చి చేయడం జరుగుతుందని ఓ జీవో తీసుకురావడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. వైకాపా ప్రభుత్వం మెర్జ్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో పలు గ్రామాల్లో ఉన్న పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. అయితే ఈ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను దగ్గరలో ఉన్న కరప మండలం పెద్దాపురం పాడు హైస్కూల్ కు మిర్చి చేస్తున్నట్లు అప్పటి ఉపాధ్యాయులు తెలిపినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు వెజ్ చేస్తే ఉపేక్షించేది లేదని, పెద్దాపురం హైస్కూలు కరప మండలానికి చెందినది అంటూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు నిరాకరించారు. అనంతరం తరువాయి 4లో..

## సుపరిపాలనలో రాష్ట్రం పురోభివృద్ధి దిశగా పయనం

### ఎంపీ హరీష్ మాధుర్



**అమలాపురం /సఖినేటిపల్లి పెన్ పవర్, జూలై 2 :** సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంను మొదటి సంవత్సరం కాలంలో కూటమిపాలన రాష్ట్రం పురోభివృద్ధి దిశగా పయనిస్తుందని ఎంపీ గంటి హరీష్ మాధుర్ తెలిపారు. డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటి పల్లి మండలం వి.వి.మెరక సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాలలో ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుచూ ఇంటింటికి వెళ్లి, కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో గుర్తు చేశారు. విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి వికాసం దిశగా పయనింప చేస్తున్నామన్నారు. ప్రజల ఆశయాలకు ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ జి శ్రీనివాసు, టీడీపీ రాజోలు పరిశీలకులు సి.రామ్మోహనరావు, పెద్దాపురం నియోజక వర్గ పరిశీలకులు బోళ్ల వెంకట రమణ, బీసీ సెల్ అధికార ప్రతినిధి చెల్లిభోయిన శ్రీనివాసు, చాగంటి స్వామి, ఏం నాని, తాడి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## బిందు సేద్యం పరికరాలకి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**స్టాప్ రిపోర్టర్, గంగవరం/ పాడేరు,పెన్ పవర్,జూలై 2:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రైతులకి ఊరటనిచ్చే విధంగా బిందు సేద్యం పరికరాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమయ్యింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి గాను అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2000 హెక్టార్ల భూమిపై సూక్ష్మ సేద్యం

## రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్



**కాకినాడ, పెన్ పవర్, జూలై2 :** ఈ నెల 04న కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవానికి విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌరవ శ్రీ అబ్దుల్ నజీర్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కాకినాడ పర్యటనకు సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారులు చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జేఎన్టీయూ 11వ స్నాతకోత్సవాని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజిర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నరన్నారు.జూలై 4, శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఆయన జేఎన్టీయూ అతిథి గృహానికి తరువాయి 4లో..



## అజ్జరం ఇత్తడి కళాకారుల జ్ఞాపికను సీఎం చంద్రబాబుకు బహుకరణ చేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 2 :** తూర్పు గోదావరి జిల్లాలోని అజ్జరం గ్రామంలో ఇత్తడి వస్తువుల తయారీ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న 300 కుటుంబాల పరిస్థితిని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించారు. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలం, మలకపల్లి గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున అజ్జరం గ్రామంలోని కళాకారులు తయారు చేసిన ఇత్తడి డిన్నర్ సెట్‌ను జ్ఞాపికగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఇతర అధికారులతో కలిసి తరువాయి 4లో..

## పంట పొలాలకు సాగునీరు విడుదల



**సీతానగరం, పెన్ పవర్, జులై 02 :** సీతానగరం మండలంలోని తొర్రి గడ్డ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని బుధవారం బుధవారం నాడు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రాజానగరం టిడిపి ఇన్చార్జి రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మండలంలోని కాటవరంపురుషోత్తట్నం పుష్కర ఎత్తిపోతల పథకాల నుంచి గోదావరి జలాలను బుధవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 రోజులు ముందుగానే నీటిని విడుదల చేయడం వల్ల ముందస్తు ఖరీఫ్ సాగుకు ఉపయోగపడుతుందని తెలిపారు, ఈ సందర్భంగా రాజానగరం టిడిపి ఇన్చార్జ్ రుడా చైర్మన్ బొడ్డు అనంత వెంకటరమణ చౌదరి మాట్లాడుతూప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు, తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యత తెస్తుందని తెలిపారు, నదుల అనుసంధానం తోనే కరువు నివారణ సాధ్యమనిపేర్కొన్నారు, రైతాంగ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రిగడ్డ చైర్మన్ వేగి శ్రీనివాస్ , జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి , మండల టిడిపి అధ్యక్షుడు గెడ్డం తిమ్మారావు, ఓబులినేని కృష్ణ చైతన్య, సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య, సీతానగరం మండలం సోషల్ మీడియా కన్వీనర్ పుక్కాల శ్రీనివాస్, జనసేన నాయకుడు మట్టా వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల నుంచి కాపాడండి



**సీతానగరం, పెన్ పవర్, జూలై 02 :** గ్రామీణ ప్రాంతాల వీధులతో పాటు సీతానగరం మండలంలోని ప్రధాన రహదారిలోను వీధి కుక్కల బెడదా ఎక్కువగా అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మండల పరిధి లోని అన్ని గ్రామాలలోనూ వీధి కుక్కలు రహదారులపైనే సంసారం చేయడం ఎక్కువైపోవడంతో చిన్న పిల్లలు వృద్దులు, కుక్క కాటుకు గురి అవుతున్నారు. అంతేకాకుండా ఇటీవల కుక్కలకు వైరస్ సోకడంతో కొన్ని కుక్కలు వైరస్ కలిగినవి కూడా ఉన్నాయి, గ్రామాలలో ఇంటిదగ్గర పెద్దవారు లేని సమయాల్లో గ్రహాల్లోకి ప్రవేశించి రహదారిలో వెళ్తున్న చిన్నపిల్లలపై ద్విచక్ర వాహనదారులపై దాడులకు పాల్పడుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి అని వాపోతున్నారు. ప్రజలకు వైరస్ సోకిన కుక్కల ద్వారా వ్యాధులు సోకే ప్రమాదం ఉందని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదే సమయంలో వర్షాకాలం కూడా ప్రారంభం కావడంతో సుజనా వ్యాధులు సంక్రమించే ప్రకాశం ఉందని వీధి కుక్కల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని పలువురు బహిరంగనే కోరుతున్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు

### ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ జులై 2 :** వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు పరిశీలించారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ వేంకటేశ్వర స్వామివారి పట చిత్రాన్ని బహూకరించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అధికారుల నుండి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. అనంతరం, అర్చకుల కోసం నూతనంగా నిర్మించిన నివాస గృహాల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తరువాయి 4లో..

## పాసర్లపూడిలో సుపరిపాలన తొలి అడుగు



**అమలాపురం /మామిడికుదురు పెన్ పవర్ జూలై 2 :** మండలంలోని పాసర్లపూడి గ్రామంలో టీడీపీ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సీఎం చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుట్టగుళ్ళ కిషోర్, బొక్కా త్రిమూర్తులు, గంధం భాస్కర రావు, కొల్లు ఏడుకొండలు, బొంతు సింహాద్రి, పసలపూడి నాగయ్య, పడాల త్రిమూర్తులు, బొక్కా తాతారావు, తోట పెద్దబ్బులు, మల్లాడి గంగరాజు, మల్లాడి విష్ణు, మర్లపూడి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ పరిపాలన తొలి అడుగులో పాల్గొన్న మాజీ మంత్రి చిక్కాల



**అమలాపురం/ పి గన్నవరం, పెన్ పవర్. జూలై 2 :** బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం పి గన్నవరం గ్రామం భవానీపురం కాలనీ 66వ బూతులో ఇంటింటికి తిరిగి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజల మధ్యలోకి వెళ్లి వారి సమస్యలను అడిగి మై టిడిపి యాప్ ద్వారా నమోదు చేసిన పి గన్నవరం నియోజకవర్గం పరిశీలికులు మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు పి. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు,పి గన్నవరం నియోజకవర్గ అబ్జర్వర్ షేక్ సుభాన్ ,అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు, సంసాని పెద్దరాజు గుత్తుల రామకృష్ణ తవిటికి బుజ్జి ముసిని వెంకటేశ్వరావు బొండాడ నాగమణి పూలపర్తి వెంకట లక్ష్మి గుడాల రమణ లంకే చిరంజీవి నక్కా సత్యనారాయణ సుంకర కృష్ణ పెదపూడి రాము పెచ్చేట్టి ఈశ్వరరావు సుజాత నల్లా దుర్గారావు వేమన రామకృష్ణ కామాడి రామకృష్ణ రుద్ర గంగా రావు వాటావాల సత్యనారాయణ కడలి దుర్గాప్రసాద్ విత్తనాల ఆదినారాయణ కడలి నరసింహామూర్తి ఉండ్రాజవరపు బాబీ పల్లి రామూర్తి బొరుసు మహేష్ పితాని రాంబాబు, ఇంగువ కొండయ్య, కడలి సత్య ప్రసాద్ గుబ్బల తాతారావు, అనుచూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ కొత్తపల్లి లో సుపరి పరిపాలన తొలి అడుగు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు






**అమలాపురం పెన్ పవర్ జూలై 2:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాలమేరకు అమలాపురం నియోజకవర్గం లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఉప్పలగుప్తం మండలం ఎన్. కొత్తపల్లి గ్రామంలో ప్రారంభించి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగెల నానాజీ, నిమ్మకాయల కొత్తపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు లంకె శ్రీనివాస్, ఈదరపల్లి శ్రీనురాజు, మల్లాడి రమణ, గుత్తుల శ్రీనివాసరావు, దోనిపాటి అశోక్, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో (ఆర్ టిఈ) సీట్ల కోసం ఎంపీ సానా సతీష్ బాబు చొరవ

### - తల్లిదండ్రులకు భరోసా



**కాకినాడ పెన్ పవర్, జూలై 2:** ప్రైవేట్ పాఠశాలల్లో రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 121సి కింద 25% ఉచిత సీట్లను కల్పించడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యం చూపుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం ఫిర్యాదు చేయడంతో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు వెంటనే స్పందించారు. బుధవారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో తల్లిదండ్రుల ప్రతినిధులు ఎంపీని కలసి సమస్యను వివరిస్తూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఉచిత సీట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 40 విద్యార్థులు తమ సమస్యల్ని ఎంపీకి వివరించారు. దీనిపై ఎంపీ సానా సతీష్ బాబు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ శాన్మోహన్‌లతో ఫోన్లో సంప్రదించి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు ప్రారంభించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి, రెండు రోజుల్లో విద్యార్థులకు అవసరమైన సీట్లు కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని ఎంపీ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంలో ఎంపీ మాట్లాడుతూ, "విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ 121సి కింద విద్యార్థులకు సాధ్యమైనంత త్వరగా సీట్లు లభించేలా చూడటం ప్రభుత్వ బాధ్యత" అని తెలిపారు. తల్లిదండ్రులు ఎంపీ చొరవను ప్రశంసించారు.

# ఒక విద్యార్థి.. ఒక టీచర్.. ఇద్దరు ఆయాలు

**(3వ పేజీ తరువాయి)** ఈ స్కూల్లో ముగ్గురే పిల్లలు ఉండడంతో ఫౌండేషన్ స్కూల్ గా మారిపోయింది. గత ఏడాది ముగ్గురు పిల్లలతో పాటు, ఆ స్కూల్లో ఉన్న ఉపాధ్యాయు రాలు మరో ముగ్గురిని చేర్పించగా మొత్తం ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్ పాఠాలు బోధించేదని గ్రామస్తులు తెలిపారు. అయితే ఇటీవల టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 మంది విద్యార్థులు దాటిన పాఠశాలలను ఆపరేట్ చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇప్పటివరకు చదివిన విద్యార్థులంతా మరో స్కూల్ కి వెళ్ళి పోవడంతో విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గి పోయింది. దీంతో చివరికి ఆ స్కూల్లో ఒక విద్యార్థి మిగిలింది. ఆ విద్యార్థికి పాఠాలు బోధించేందుకు ఒక టీచర్ , ఇద్దరు ఆయాలు ఉన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఆయా మంగయ్య అమ్మ 10 సంవత్సరాల పైబడి పని చేస్తున్నారు. మరో ఆయా పొన్నం నాగలక్ష్మి నాలుగేళ్లుగా పనిచేస్తుంది. ఒక ఎస్ఎంసి చైర్మన్ కూడా ఉండడం విశేషం. ఇంతకీ ఆ పాఠశాల ఎక్కడ..? ఏమిటి ఈ స్కూల్ కథ అనుకుంటున్నారా? కాజులూరు మండల పరిధిలోని ఆర్యవటం గ్రామంలో సుమారు 100 ఏళ్ల చరిత్ర కలిగిన పాఠశాల. ఆర్యవటం గ్రామంలో కాకినాడ కోటిపల్లి రహదారికి ఆనుకుని ఉన్న మండల పరిషత్తు ఉన్నత పాఠశాల. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఎన్నికలు నిర్వహించిన ఈ స్కూలు భవనంలోనే ఓటర్లు గ్రామస్తులు ఓట్లు వేయాల్సి వస్తుంది. ఈ స్కూల్ కాంపౌండ్ ప్రారంభంలో మూడు పోలింగ్ కేంద్రాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఈ స్కూలు ప్రాంగణంలో వెనుక భాగాన తుప్పలు బాగా పెరిగిపోవడంతో అటువైపు వెళ్ళాలంటే పెద్ద సాహసమే చేయాలి. దట్టంగా పిచ్చి మొక్కలు ముగిసిపోయి , పాములు సంచారంగా తయారయ్యింది. ఇదే ప్రాంగణంలో గత ఏడేళ్లుగా అంగనవాడి భవనాన్ని నిర్మించారు. ఆ అంగన్వాడి కేంద్రం నిర్మాణం పూర్తి కాకుండానే శిథిలావస్థకు చేరడం విశేషం. ఇంతకీ ఆర్యవటం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకే విద్యార్థికి ఒక టీచర్ విద్యా బోధన చేయడం పై గ్రామంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. దానికి తోడు టీచర్ తో పాటు ఇద్దరు ఆయాలు పనిచేయడం విశేషం. ఈ స్కూలు ఎప్పుడు మూతపడిపోతుందో అన్న అనుమానంతో గ్రామం లోని కొందరు వ్యక్తులు , ఆ స్కూల్లో చదువుకున్న వ్యక్తులు వందేళ్ల చరిత్ర కలిగిన స్కూల్లో మేము చదువుకున్నామంటూ , పాత జ్ఞాపకాల నుండి ఎవరో వేసుకుంటున్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలను ఏదో ఒకలా మూతపడకుండా చేయాలన్నదే వారి తపన. అయితే ఉపాధ్యాయులు తెలుపుతున్న సమాచారం మేరకు త్వరలో 100 ఏళ్ల చరిత్ర కలిగిన స్కూలు మూత పడిపోతుంది అన్న ఆందోళన గ్రామస్తుల్లో ఎక్కువయింది. దాంతో ఆ గ్రామస్తులు కొంతమంది పెన్ పవర్ ప్రతినిధికి ఆ స్కూల్ యొక్క చరిత్రను వివరించారు. గ్రామస్తుల సమాచారం మేరకు మండల ఎడ్యుకేషనల్ అధికారిని ఆర్యవటం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఈ ఏడాది పూర్తిగా కొనసాగుతుందా అని పెన్ పవర్ ప్రశ్నించగా, ఎంఈఓ డేవిడ్ మాట్లాడుతూ ఒక్క పాప ఉన్నా సరే కచ్చితంగా విద్యాబోధన జరుగుతుందని, స్కూల్ క్లోజ్ చేసే ప్రసక్తే లేదని ఆయన పెన్ పవర్ ప్రతినిధికి వివరించారు. అయితే ఒక విద్యార్థికి ఒక్క ఉపాధ్యాయురాలు బోధించడం, ఇద్దరు ఆయాలు పనిచేయడంపై గ్రామంలో సర్వత్రా చర్చే ప్రారంభమై. ఈ విధంగా పాఠశాల నడపడం వలన ప్రభుత్వానికి మేలా లేక నష్టమా అనేది పలు విమర్శలకు తావిస్తుంది. 12 మంది కంటే విద్యార్థులు ఎక్కువగా ఉంటే ఇద్దరు ఆ స్కూల్ ను అప్గ్రేడ్ చేయవచ్చునేది సమాచారం.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు



**(3వ పేజీ తరువాయి)** ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు, మండల టిడిపి అధ్యక్షులు రామకృష్ణంరాజు , కరటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, ముళ్ళపూడి భాస్కరరావు,చిటికెన సత్యనారాయణ, కూటమి నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. విశాఖపట్నం, గాజువాక,కు చెందిన శ్రీ సాయి వైష్ణవి ఇన్ఫ్రా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత నాగబిల్లి అప్పలరాజు, సంతోషి దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం 50,000 రూ - విరాళంగా అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ ఎస్ చక్రధర్ రావు,శ్రీ స్వామి వారి చిత్ర పటాన్ని బహుకరించారు.

## బిందు సేద్యం పరికరాలకి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**(3వ పేజీ తరువాయి)** చేపట్టేందుకు పథకాన్ని ప్రారంభించిందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా బిందు (డ్రిప్) మరియు తుంపర్ల (స్ప్రింక్లర్) సేద్య పరికరాలను రైతులకు రాయితీ ధరలపై అందజేయనున్నారు.

**రాయితీల వివరాలు ఇలా ఉన్నాయి:**

డ్రిప్ సేద్యానికి 5 ఎకరాల్లోపు భూమి గల ఎస్సీ/ఎస్టీ రైతులకు 100% రాయితీ. 5-10 ఎకరాల భూమి గల ఎస్సీ/ఎస్టీ రైతులకు 90% రాయితీ. 5 ఎకరాల్లోపు భూమి గల ఇతర రైతులకు 90% రాయితీ. 5-10 ఎకరాల భూమి గల ఇతర రైతులకు 70% రాయితీ. 12.5 ఎకరాల పైబడి భూమి గల పెద్ద రైతులకు 50% రాయితీ. తుంపర్ల సేద్యం (స్ప్రింక్లర్ ఇరిగేషన్)కు చిన్న, మధ్య తరహా మరియు ఇతర రైతులకు 50% రాయితీ పై స్ప్రింక్లర్ సెట్లు అందుబాటులో ఉంటాయి. ఈ పథకం ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించడం సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ సేద్యం వలన సాగు ఖర్చులు తగ్గడంతో పాటు, నాణ్యమైన ఉత్పత్తి మరియు అధిక నికర ఆదాయం పొందవచ్చున్నారు. అర్హత గల రైతులు దరఖాస్తు చేయవలసిన పత్రాలు:ఆధార్ కార్డు ప్రతినకలు,సాగు భూమి యొక్క 1బి,బ్యాంకు పాస్‌బుక్ కాపీ,ఎస్సి/ఎస్టి రైతులు అయితే కుల ధృవీకరణ పత్రం,మొబైల్ నెంబర్. రైతులు సమీప రైతు సేవా కేంద్రం ( ఆర్.బి.కె) వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. అంతేగాక, 7 సంవత్సరాల కిందట రాయితీపై సూక్ష్మ సేద్యం పరికరాలు పొందిన రైతులు కూడా మళ్లీ ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మరింత సమాచారం కోసం జిల్లా మైక్రో ఇరిగేషన్ ఆఫీసర్ ఎ.బి. రాజశేఖరం (ఫోన్: 7995087036), ఇంజినీరింగ్ అధికారిణి పి. ధారలక్ష్మి (ఫోన్: 9553443946) లేదా సంబంధిత ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించవచ్చు. ఈ అవకాశాన్ని జిల్లా రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## అజ్జరం ఇత్తడి కళాకారుల జ్ఞాపికను సీఎం చంద్రబాబుకు బహుకరణ చేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**(3వ పేజీ తరువాయి)** బహుకరించారు. ఈ సందర్భంగా ఇత్తడి వస్తువుల తయారీ పరిశ్రమకు అంతర్జాతీయ మార్కెట్ లో అవకాశాలు, ఆయా కుటుంబాలకు అవసరమైన మద్దతు, శిక్షణ, ప్రోత్సాహకాలు గురించి కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. చేతివృత్తుల వారసత్వానికి ప్రతిరూపం అజ్జరం గ్రామం అని, రెండు శతాబ్దాల నాటికి చెందిన చేతివృత్తుల సంప్రదాయాన్ని కలిగి ఉందని వివరించారు. ఇక్కడి కళాకారులు ఇత్తడి, కాంస్యంతో మతపరమైన ఆచారాల్లో ఉపయోగించే పవిత్ర పాత్రలను శ్రద్ధతో తయారు చేస్తున్నారని, వారి కళాత్మకత, సంక్లిష్టమైన పనితనానికి దేశ వ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తుల వారసత్వాన్ని గుర్తించి, వారిని ప్రోత్సహించినందుకు ముఖ్యమంత్రికి అజ్జరం కళాకారులు తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్

**(3వ పేజీ తరువాయి)** చేరుకుంటారని అక్కడ కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని జేఎన్టీయూలో మధ్యాహ్నం 3.00 గంటలకు సెమినార్ హాల్లో నిర్వహించే స్నాతకోత్సవ వేడుకలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు.

ఆయా శాఖల అధికారులకు నిర్దేశించిన విధులను సక్రమంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి లోటుపాట్లు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర గవర్నర్ కాకినాడ పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనాతవరంలో సుపరిపాలనలో తొలి అడుగు

### డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమం ప్రారంభించిన ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



**అమలాపురం/ ముమ్మిడివరం. పెన్ పవర్ జూలై 2 :** సుపరిపాలనను తొలి అడుగు -డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమంను ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామంలో ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే చరిత్రలోనే నిలిచిపోయేలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, ఇవి ప్రజలకు మరింత చేరువ చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజలు యొక్క అభిప్రాయాలను వివిధ సంక్షేమ కార్యక్రమాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జులు కో ఇన్చార్జిలు, క్లస్టర్ , యూనిట్ ఇన్చార్జి, గ్రామ కమిటీలు తప్పనిసరిగా పాల్గొని ప్రభుత్వం చేస్తున్న మేలును, మంచిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామా మండల జిల్లా కమిటీ సభ్యులు,బూతు యూనిట్ క్లస్టర్ ఇన్చార్జిలు,కోకన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కె గంగవరంలో సర్వసభ్య సమావేశం



**కె గంగవరం పెన్ పవర్ జూలై 2 :** కె గంగవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పంపన నాగమణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు దూడల నాగేశ్వరరావు, ఎంపీడీవో యన్. శ్రీనివాసరావు,ఎంపీటీసీలు, సర్పంచులు,మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో మండల అభివృద్ధి, నిధుల వినియోగం,గ్రామాల మౌలిక సదుపాయాల మెరుగుదల, పథకాల అమలుపై చర్చ జరిగింది. ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులంతా వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అమరావతి నిర్మాణానికి సీఎం కు లక్ష రూపాయల చెక్కును అందజేసిన నామా కొండబాబు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 2 :** పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తాళ్ళపూడి మండలంలోని మలకపల్లి గ్రామానికి మంగళవారం విచ్చేసారు. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణంలో భాగంగా తన వంతు సాయంగా తాడిపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నామా వెంకట సుబ్బారావు(కొండబాబు) ఉదారత చాటుకున్నారు. తన సొంత నిధులనుండి లక్ష రూపాయల చెక్కును కొండబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండబాబును ముఖ్యమంత్రి అభినందించారు.

## విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ హాస్పిటల్ లో ఘనంగా "జాతీయ డాక్టర్స్ డే" సెలెబ్రేషన్స్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జులై 2 :** దివాన్ చెరువు వద్ద ఉన్న విజయభారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ హాస్పిటల్ లో మంగళవారం జాతీయ డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ప్రఖ్యాత వైద్య నిపుణులు, విజయభారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ అధినేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కు ఈ సందర్భంగా పలువురు వైద్యులు, వైద్య నిపుణులు, పారా మెడికల్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది, అభిమానులు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. విజయభారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ యాజమాన్యం, సిఇఒ గూడూరి రాధికా విజయవాడ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ప్రధాన వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ హితేష్ చరణ్, డాక్టర్ గూడూరి భరత్ బాబు, డాక్టర్ రాజశేఖర్ లకు వైద్యులు, సిబ్బంది, సిస్టర్స్ పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి వేడుకగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రఖ్యాత వైద్య నిపుణులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్స్ మంచి నడవడితో మానవతా దృక్పదంతో రోగులను ట్రీట్ చేయాలని సూచించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారిపట్ల ఆప్యాయతగా వుండాలన్నారు. ఈ వేడుకల్లో పరమేశ్వరి, స్థాఫ్ నర్స్ సూర్య, మానస, డాక్టర్స్ రమ్య, వినీత, శ్రావణి, గాయత్రి, నాని, విజయభారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ మేనేజర్ అయ్యప్ప మణికంఠధర్, సిఓఓ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు తొత్తరమూడిలో ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు



**అమలాపురం పెన్ పవర్ జూలై 2:** పి.గన్నవరం నియోజకవర్గం %-% అయినవిల్లి మండలం, తొత్తరమూడి లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం , జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి, స్థానిక టీడీపీ నేతలు, బూత్ స్థాయి,యూనిట్ స్థాయి,క్లస్టర్ స్థాయి, కె .ఎస్.ఎస్. సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు,మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రజలతో ఇంటింటికి వెళ్లి...**

4.1 పేరుతో గత ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై అవగాహన కలిగించారు. విశ్వాసం భద్రత అభివృద్ధి ఈ మూడు సూత్రాలతో ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది..

## జిల్లాపరిషత్ స్థలం నివాసితులకు పొజిషన్ పట్టాలు మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంతికి ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు వినతి
- సానుకూలంగా స్పందించిన కలెక్టర్



**గోకవరం, పెన్ పవర్, జులై 02 :** గోకవరంలోని జిల్లా పరిషత్తుకు చెందిన స్థలంలో సుమారు 70 సంవత్సరాలుగా ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న సుమారు 120 మందికి పొజిషన్ పట్టాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతికి గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు విజప్తి చేశారు. బుధవారం కాకినాడ జిల్లా పరిషత్ సమావేశంలో ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జిల్లా పరిషత్ స్థలంలో ఇళ్లు నిర్మించుకున్న వారికి పొజిషన్ సర్టిఫికేట్ లేకపోవడం వలన పంచాయతీ వారు పన్నులు వేయడం లేదని, దీనివలన వారు కనీసం ఇంటి లోను పొందడానికి కూడా అర్హత లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యపై సుమారు 24 సంవత్సరాల క్రితం తాను జెడ్పీటీసీగా ఉన్న సమయం నుంచి పోరాటం చేస్తున్నానని ఇప్పటికైనా వారికి పొజిషన్ పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జెడ్పీసిఈఓకు ఎన్ఓసీ ఇవ్వాలని ఆదేశించినట్లు ఎంపీపీ తెలిపారు.

## రెడ్డిపల్లిలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం



**అమలాపురం పెన్ పవర్ జూలై 2 :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అమలాపురం రూరల్ మండలం, రెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని మై టిడిపి యాప్ లో సమస్యలను బూత్, క్లస్టర్ ఇంచార్జ్ కన్వీనర్ లతో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నమోదు చేయించారు , ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, మాజీ జడ్పిటిసి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, దంతులూరి వాసురాజు, పోలిశెట్టి జయప్రకాష్, రాజులపూడి భీముడు, కామనరాజు, కాట్రు కృష్ణ, మందా గెద్దయ్య మరియు క్లస్టర్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు, టిడిపి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### ఆశా కార్యకర్త పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

**కాకినాడ, పెన్ పవర్,జూలై 2 :** కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.డి.ఎస్.వి.ఎస్. నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గూడూరు మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో 13 ఆశా కార్యకర్త పోస్టులు భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు.

**అర్హతలు :** పోస్టులకు దరఖాస్తు చేయు అభ్యర్థులుస్థానికంగా నివాసం ఉండాలి, వయసు 25-45 సంవత్సరాల మధ్య ఉండాలి. కనీసం 10వ తరగతి పాసు అయ్యి ఉండాలి. జీతం: గరిష్ఠంగా రూ.10,000/- వరకు ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ:ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాల కోసం https://kakinada.ap.gov.in వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చు. దరఖాస్తులు జూలై 7, 2025 ఉదయం 10 గంటల నుండి జూలై 9, 2025 సాయంత్రం 5 గంటల వరకు సబ్ కలెక్టర్ కార్యాలయం గూడూరు, గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామ / వార్డు సచివాలయాల్లో అందజేయాలి. ప్రాధాన్యత:స్థానిక అభ్యర్థులకు, బీసీ / ఎస్సీ / ఎస్టీ / ఇతర వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది. ఈ సందర్భంగా ఎంపిక చేసిన అభ్యర్థులు గ్రామ/వార్డు ఆరోగ్య సచివాలయం ప్యానెల్ ద్వారా ఎంపికై, ఆశా కార్యకర్తలుగా నియమించబడతారు. ముఖ్యంగా ఇచ్చిన గడువులోపు వచ్చిన దరఖాస్తులనే పరిగణిస్తారు. ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడతాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.డి.ఎస్.వి.ఎస్. నరసింహారావు ఈ ప్రకటన జారీ చేశారు.

## వైద్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ మోహిత్‌కు ఘన సత్కారం



**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 2 :** వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన లండన్‌లో సేవలందిస్తున్న ప్రముఖ ఫిజియోథెరపిస్టు డాక్టర్ మోహిత్‌ను సత్యసాయి సేవా సంస్థ ఘనంగా సత్కరించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహిత్ అందిస్తున్న వైద్య సేవలను వక్తలు ప్రశంసించారు. ఆయన సేవా దృక్పథం యువ వైద్యులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ మన్యం వర్ధన్ రావు, మాతంశెట్టి రామలింగేశ్వర రావు, మాతంశెట్టి శ్రీనివాస్, గోపాలకృష్ణ, గోగుల నాగేశ్వరావు, ర్యాలి కేశవ స్వామి ఆలయ ఆస్థాన వేద పండితులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణతోనే డెంగ్యూ నిర్మూలన



**సీతానగరం, పెన్ పవర్, జూలై 02 :** సీతానగరం మండలంలోని చిన కొండేపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి.హె.చ్ సి సిబ్బంది మరియు ప్రజలతో కలిసి జాతీయ డెంగ్యూ మహోత్సవం సందర్భంగా డెంగ్యూ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ ఏవీకే చైతన్య మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఈడీస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుందని ఈ వ్యాధిని అశ్రద్ధ చేస్తే రక్తంలో పేట్లెట్స్ కణాలు సంఖ్య తగ్గిపోయి ప్రాణాపాయం సంభవించవచ్చని అన్నారు, దోమల వృద్ధికి కారణమయ్యే ఇంటి లోపల బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని, పాత టైర్లు కొబ్బరి డొక్కులు లేకుండా చూసుకోవాలని నీటి కుండీలు పూల కుండీలలో మూడు రోజులు మించి నిలవ లేకుండా చూడాలని ఇంటి పరిసరాలలోనూ జనవాసాలకు దగ్గర్లోను నీటి కుండీలు లేకుండా చూసుకోవాలని దోమతెరలు వాడాలని ప్రతి శుక్రవారం డెడే పాటించాలని కొద్దిపాటి జ్వరం వచ్చిన అశ్రద్ధ చేయకుండా వెంటనే కార్యకర్తను సంప్రదించి ఆమె సహాయంతో మీ ఊరిలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి వెళ్లి అక్కడ ఉన్న ఎమ్ ఎల్ హెచ్ పి ద్వారా రక్త పరీక్షలు మందులు తీసుకోవాలని ఈ జూలై నెల అంతా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామాల్లోనూ డెంగ్యూ వ్యాధి నిర్మూలన గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో చిన్న కొండెపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి ఎమ్ ప్రకాష్ బాబు, ఎం పి హెచ్ ఓ వై ఎస్ రాయుడు, సూపర్వైజర్స్ కే సుధాకర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు సృష్టిస్తున్న సిఐ.. నాటుసారా నిర్మూలనే లక్ష్యం



**కుక్కునూరు,పెన్ పవర్,జూలై 2 :** నాటు సారా తయారీ కేంద్రాలపై కుక్కునూరు సిఐ తనదైన స్టైల్లో దాడులు నిర్వహిస్తున్నారు.ఓ సారి దాడి చేసి మరల ఇక ఎలాంటి దాడులు లేవు అనుకునే లోపే తన బృందంతో మెరుపు దాడులు చేస్తున్నారు.మండలంలోని కిన్నెరసాని నది ఒడ్డున గుట్టుచప్పుడు కాకుండా నాటుసారా తయారీ స్థావరాలపై దాడి చేసి,1500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి,20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రమేష్ బాబు మాట్లాడుతూ,జిల్లాలో నిషేధిత మద్యపాన పదార్థాల తయారీకి ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించమని,నాటు సారా తయారీ,నిల్వ,విక్రయాలలో పాల్గొనేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు అందరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రం తో మద్యం దుర్వినియోగాన్ని నివారించడంలో కుక్కునూరు పోలీస్ శాఖ ముందుంటుందని తెలిపారు.ఇలాంటి అక్రమ చర్యలపై సమాచారం అందించే వారి యొక్క వివరాలను గోప్యతను కాపాడుతూ,తగిన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు సిఐ రమేష్ బాబు తెలియ తెలిపారు.

## గొల్లపాలెంలో టీడీపీ "సుపరిపాలనలో తొలి అడుగు" ప్రారంభం





**కాజులూరు, పెన్ పవర్,జూలై 2 :** తెలుగుదేశం పార్టీ "సుపరిపాలనలో తొలి అడుగు" అనే కార్యక్రమాన్ని కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో ఘనంగా ప్రారంభించింది. మంత్రి వాసశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రారంభమై, ప్రతి ఇంటికి వెళ్లి గత సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్తులకు తెలియజేస్తున్నట్లు నాయకులు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), సీనియర్ నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి, గొల్ల పాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు నక్క శ్రీను, అంగర కృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షుడు అత్తిలి వెంకటరమణ, పలివెల రాజు, ఇజ్రాయిల్ రాజు, అంగర శ్రీను, మట్టా శ్రీను, ఈలి వీరలక్ష్మి, నల్ల నాగేశ్వరరావు, మాధవరపు శ్రీరామమూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఆర్య అవడం గ్రామంలో కోట తాతబ్బాయి, వెంకీ అప్పారావు, చందనారాయణ, సనపల ధనరాజు, కురుపూడి దొరబాబు తదితరులు ఆర్యవటం గ్రామంలో పార్టీ తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెనుమళ్ళ గ్రామంలో పేప కాయలు బాబ్జీ (డీసీ), మాజీ సర్పంచ్ వనుం వీరబ్రహ్మం, రెడ్డి శేషారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కరపత్రాల ద్వారా ఇంటింటికీ ప్రభుత్వం చేసిన పనులు వివరించేందుకు ఈ రోజు నుండి నెల రోజులపాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తుల స్పందన సాధారణంగా మంచి స్థాయిలో ఉందని, ప్రజల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచే దిశగా ఈ కార్యక్రమం సాగుతుందని చెప్పారు.జై తెలుగుదేశం- జై సుభాష్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు.

## తీగల రవి, కవిత దంపతుల ఆధ్వర్యంలో జనసేనలో భారీగా చేరికలు

### పేగా పంచాయతీలో 60 కుటుంబాలు పార్టీలోకి అధికారిక జాయినింగ్





**చింతూరు, జూలై 2 :** జనసేన పార్టీకి గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో మద్దతు పెరుగుతోంది. చింతూరు మండలం పేగా గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సింగపేట, అల్లిగూడెం గ్రామాల నుండి 60 కుటుంబాలు జనసేన పార్టీలో అధికారికంగా చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమైన ప్రేరణగా నిలిచింది తీగల రవి మరియు కవిత దంపతుల నాయకత్వం. ఈ సభ్యత్వ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రంపచోడవరం నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి, రంపచోడవరం మండల అధ్యక్షుడు పాపోలు శ్రీను (పి ఆర్ పి), చింతూరు మండల అధ్యక్షుడు మడివి రాజు, రంపచోడవరం ఉపాధ్యక్షుడు రాగాల సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుర్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తీగల రవి, కవిత యువతీ యువకులకు పార్టీపై అవగాహన పెంచి, ప్రజల్లో నమ్మకం కలిగేలా అహర్నిశలు కృషి చేస్తున్నారు. వీరి ఆధ్వర్యంలో జనసేన బలపడుతోంది అని ప్రశంసించారు. ఈ చేరికలతో పేగా పంచాయతీలో జనసేన పార్టీకి పునాదులు మరింత బలపడినట్లు స్థానిక నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు పెయ్యాల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శ బేడే సతీష్, కారం దుర్గారావు, చిలకం కన్నారావు, దోమల భగత్, పొడియం



నాగార్జున, ముచ్చిక సంతోష్, చింతూరు మండలం కమిటీ సభ్యులు గ్రామస్తులు భాస్కర్, సూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబాజీపేటలో సుపరిపాలన తొలిఅడుగు



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 2 :** ఏడాదిలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించదని ఇంటింటికి ప్రజలకు వివరించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మాచవరం గ్రామంలో ప్రారంభ కార్యక్రమంలో క్లస్టర ఇంచార్జ్ గణపతి వీరఘవులు, స్టేట్ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్, క్లస్టర్ కో కన్వీనర్ బొంతు గంగాధరరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇంటింటికి వెళ్లి ఏడాది లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కరపత్రాలను అందచేసారు. ఈ కార్యక్రమం లో మాచవరం గ్రామ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి శ్యామ్, కార్యదర్శి దిగుమర్తి వెంకటేశ్వరరావు , తెలుదేశం సీనియర్ నాయకులు మేడిది శ్రీనివాసరావు , యూనిట్ కన్వీనర్లు దొమ్మేటి రామారావు, నేదునూరి రాజకుమార్, బచ్చు చినబాబు, సత్తాల నాగరాజు, నయనాల ప్రభాకర్ రావు, బూత్ కన్వీనర్ మట్టపర్తి శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్ వర్రీ చింతన్న, బండారు దుర్గారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేదల పక్షపాతి కూటమి ప్రభుత్వం

### ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి సుభాష్

**కె గంగవరం పెన్ పవర్ జూలై 2 :** రాష్ట్రంలో నిరుపేదల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ కూటమి ప్రభుత్వమని, వారి సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం రామచంద్రపురంలోని ఒకటో వార్డు కొత్తూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. గత వైసిపి పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత ఆశాజనకంగా లేనప్పటికీ పేదల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ దాటకుండా, అవసరమైతే ఒకరోజు ముందుగానే అర్హులందరికీ ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఆర్థిక స్థితి అంధకారంలోకి వెళ్లిందని, ఆ పరిస్థితులను అధిగమించి సుపరిపాలన అందిస్తున్నామన్నారు.ఎన్నికల హామీలో భాగంగా పింఛన్లను పెంచి కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు.దేశ చరిత్రలో అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఆంధ్ర కావడం గర్వకారణమన్నారు.సుమారు 64 లక్షల మంది అర్హులకు ఏడాదికి 34 వేల కోట్లు పింఛన్లు రూపంలో పంపిణీ చేస్తున్నామన్నారు.ఇది దేశ చరిత్రలోనే ఒక రికార్డుగా లిఖించవచ్చు అన్నారు.పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందించి ఆయా కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్నామన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో రాజీ పడే ధోరణి లేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు.మంత్రి సుభాష్ వెంట జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కాకినాడ రామారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామనపల్లి ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ పీవో ఆకస్మిక తనిఖీ...

### విద్యార్థుల ప్రతిభపై పీఓ సంతృప్తి, ఉపాధ్యాయుల కొరతపై త్వరిత పరిష్కారని హామీ... రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్ట సింహాచలం....





**దేవీపట్నం,పెన్ పవర్,జూలై2 :** దేవీపట్నం మండలంలోని దామనపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, జూనియర్ కళాశాలను, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బి.చంద్రకళ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి.వంటశాలను పరిశీలించిన పీఓ,విద్యార్థులకు పోషకాహారంతో కూడిన ఆహారం అందించాలని, మెనూను తప్పని సరిగా పాటించాలని డిప్యూటీ వార్డెన్‌ను ఆదేశించారు.అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల ప్రతిభ,నైపుణ్యతను, పరీక్షించారు.గణిత శాస్త్రంలో విద్యార్థులు ఇచ్చిన సమాధానాలకు పిఓ సంతృప్తి చెంది,అర్థవంతమైన బోధనకుగాను గణిత ఉపాధ్యాయురాలు బేబీ కుమారిని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించిన పీఓ,విద్యార్థులకు మెరుగైన విద్య,వైద్యం, ఆహారం, కల్పించాలన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థులతో పిఓ మాట్లాడి, విద్యార్థులు ఉపాధ్యాయుల కొరతపై ఇచ్చిన ఫిర్యాదుకు స్పందిస్తూ,వారం పదిరోజులలో తగినంత ఉపాధ్యాయులను నియమిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బేబీ రోహిణి,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### సిపిఐ ఏలూరు జిల్లా మహాసభలు జయప్రదం చెయ్యాలి



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,జూలై 2 :** సిపిఐ ఏలూరు జిల్లా రెండో మహాసభ చింతలపూడి మండలంలో జులై 5,6,7, తేదీలలో జరిగే మహాసభను మహిళలు అధిక సంఖ్యలో ప్రజా ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల కోరారు. బుధవారం స్వర్ణవారిగూడెం గ్రామంలో పోస్టర్ని ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మండల నాయకురాలు కారం కుమారి అధ్యక్షతన సమావేశం జరిగినది.ఈ సమావేశంలో వరకాశ్యామల మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సిపిఐ ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని,పోలవరం నిర్మాణం ఎత్తు తగ్గించకుండా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.చింతలపూడి ప్రాంతంలో ఉన్న బొగ్గు నిల్వలను వెలుకి తీయాలని,ఎత్తిపోతల పథకాలను రక్షణ పూర్తి చేయాలని,వన సంరక్షణ సమితి సభ్యులకు కేటాయించిన అడవి భూములకు వ్యక్తిగత పట్టాలు మంజూరు చేయాలని, ఏజెన్సీ ఏరియాలో సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో పేదలు సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని,పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కార్మికుల శ్రమ దోచేపాలకులపై సిపిఐ ప్రజా పోరాటం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడచినా మహిళలకు ఉచిత బస్సు ఎక్కడ అని ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో మద్యం షాపు మండలానికి ఒకటి ఉంటే ఈ ప్రభుత్వంలో మద్యం షాపులు విచ్చలవిడిగా ప్రతి ఒక్క గ్రామంలో బెల్ట్ షాపులు 10 15 కంటే ఎక్కువగా నడుస్తున్నాయని వీటిని తక్షణం నివారించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కృష్ణకుమారి, దుర్గ,మంగ, కుమారి,కారం లక్ష్మి,వెంకమ్మ, భవాని,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ శిక్షణలో నల్లి పోసియ్య




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 2 :** గవర్నమెంట్ పోస్ట్ బేసిక్ ఉన్నత పాఠశాల స్కూల్లో స్కూల్ అసిస్టెంట్ నల్లి పోసియ్య ఉత్తరప్రదేశ్ నోయిడా లో జాతీయ నాణ్యత ప్రమాణాల ట్రైనింగ్ సంస్థ ఆధ్వర్యంలో జూన్ 24,25 తేదీల్లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధిగా ఆయన హాజరయ్యారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రమాణాల సంస్థలో రెండు రోజుల పాటు జరిగిన శిక్షణలో పాల్గొన్నారు. పోసియ్య భారత్ ప్రమాణాల సంస్థ బి13 విజయవాడ బ్రాంచ్ ప్రతినిధులు నామినేట్ చేసి ఆయన్ను పంపారు. ఉపాధ్యాయుడు నల్లి పోసియ్య మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల ద్వారా విజ్ఞాన శాస్త్రాన్ని అధ్యయనం చేసే పద్ధతులపై శిక్షణ ఇచ్చారని ఆయన అన్నారు. శిక్షణ అధికారులు చేత చిత్ర గుప్త, డాక్టర్ సూర్య కళ్యాణి నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ముగించుకొని వచ్చిన ఉపాధ్యాయుడు నల్లి పోసియ్యను ఎంఈఓ 1 ఎం శ్రీనివాస్, ఎంఈఓ 2 టీవీ రామకృష్ణ, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్.రాజేష్ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ కళింగ లక్ష్మణరావు తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## అముజూరు,కూళ్ళ గ్రామాల్లో సాగు పద్ధతులపై రైతులకు అవగాహన



**కె గంగవరం పెన్ పవర్ జూలై 2 :** కె గంగవరం మండలంలోని కూళ్ళ మరియు అముజూరు గ్రామాల్లో బుధవారం"పొలం పిలుస్తోంది" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఎ. సద్గురు మూర్తి నేతృత్వంలో నిర్వహించగా, రామచంద్రపురం సబ్‌డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.నాగకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు వరి నాట్లు బెంగాల్ పద్ధతిలో వేయాలని సూచించారు. అదేవిధంగా, దమ్ములోనే బాస్వరం, పొటాష్ ఎరువులను ఇనమారుగా వేయడం వల్ల పంట ఆరోగ్యంగా, ఏపుగా పెరుగుతుందని వివరించారు. మండల వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి మాట్లాడుతూ,రైతులు వరి స్వర్ణ రకంతో పాటు ఎంటియు-1318 రకాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ రకం స్వర్ణతో సమానంగా దిగుబడి ఇవ్వడమే కాకుండా,గాలి మరియు వానలకు త్వరగా పడిపోకపోవడం వంటి ప్రత్యేకతలున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం ఉపాధ్యక్షుడు చిట్టూరి సుబ్బారావు, ఏఈవివో హేమంత్,వివిఎ సుబ్బారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించండి

### ఆరుగొలను సర్పంచ్ పీతల బుచ్చిబాబు పిలుపు




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 2 :** ఆరుగొలను గ్రామాభివృద్ధికి గ్రామస్తులు ప్రజా ప్రతి నిధులు అధికారులు సహకరించాలని ఆ గ్రామ సర్పంచ్ పీతల బుచ్చిబాబు కోరారు. స్థానిక సచివాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహిం చారు. ఈ సభకు సర్పంచ్ బుచ్చిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్ర మాలను ప్రస్తుతం జరుగుతున్న పనులను సభలో వివరించారు. గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా మ్యాజిక్ డ్రైన్లు నిర్మిస్తున్నామని వివరించారు. ఈ పనులు ఎన్ఆర్ఈజీఎస్ చేపడతామని తెలిపారు. గ్రామంలో మొదటి తప్పక అమ్మ దీవెన నిధులు ఖాతాలో పడ్డాయని రెండవ దఫా ఆ నిధులు వేయడానికి సిద్ధంగా ప్రభుత్వం ఉందని తెలిపారు. ఎస్సీ ఏరియాలో రోడ్లు డ్రైన్లు నిర్మిస్తున్నామని ఈ మేరకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర మాట్లాడుతూ గ్రామంలో డ్రైన్లు క్లియర్ చేస్తున్నామని మరో వారం రోజుల్లో గ్రామం మొత్తం డ్రైన్లు శుభ్రం చేసి పారిశుధ్యం మెరుగుపరుస్తామని చెప్పారు. కోటమ్మ చెరువు వద్ద అసంపూర్తిగా ఉన్న మంచినీటి ట్యాంకు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే ఎస్టిమేట్ వేసి ప్రభుత్వానికి పంపుతున్నామని రవిచంద్ర తెలిపారు. ఆరుగొలను నుండి తాడేపల్లిగూడెం వెళ్లడానికి బైపాస్ రోడ్డు నుండి ఆరుగొలనుకు అప్రోచ్ రోడ్డు నిర్మించాలని ఈ మేరకు నేషనల్ హైవే శాఖ నుండి అనుమతులు తీసుకురావాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను కోరుతూ గ్రామసభ తీర్మానించింది. ఈ గ్రామ సభలో మాజీ ఎంపీటీసీ నార్ని నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, మహిళా సమైక్య డ్వాక్రా సిబ్బంది పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది సద్వినియోగం చేసుకోండి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 2 :** రైతులకు సాగులో మెళకువలు తెలియజేస్తూ విత్తన మార్పిడి ప్రభుత్వ పథకాలు తెలియపరిచే విధంగా నిర్వహించే పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాడేపల్లిగూడెం వ్యవసాయ సహాయ సంచాలకులు గంగాధర్ సూచించారు. తాడేపల్లిగూడెం మండలం చిన్న తాడేపల్లి , కొండ్రుప్రోలు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నారాయణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతి థిగా పాల్గొన్న తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు పరిమి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన సబ్సిడీపై యంత్రాల అందజేత కార్యక్రమాన్ని పునరుద్ధరిం చామన్నారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికా రెడ్డి విద్యాసాగర్, కార్యదర్శి రమేష్, రైతులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో ప్రతిభ చెప్పల్స్ షాపు యజమాని మృతి



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 2:** గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో ప్రతిభ చెప్పుల షాపు యజమాని గూడపాటి నాగ సత్య చంద్రశేఖర్ (44) మృతి చెందిన ఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గూడపాటి నాగ సత్య చంద్రశేఖర్ స్థానిక యర్రవరం వైపు వెళ్లే ఏలేశ్వరం మెయిన్ రోడ్ లో చెప్పులు షాపు నడుపుతున్నాడు. షాపు రిపేరు నిమిత్తం నల్ల కంకర లారీ రావడంతో బుధవారం తెల్లవారుజామున ఇంటి నుండి బయటకు వస్తున్న చంద్రశేఖర్ ను గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది వెళ్ళిపోయింది. దీంతో తలకు బలమైన గాయం కావడంతో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య దివ్య, 12 సంవత్సరాల కుమారుడు, 10 సంవత్సరాల కుమార్తె ఉన్నారు. శేఖర్ ఆకస్మిక మృతితో మెయిన్ రోడ్ లోని దుకాణాలు మూసివేసి సంతాపం తెలియజేశారు. ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సుపరిపలనకు తొలి అడుగు.. ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమం




**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 2 :** కూటమి ఏడాదిపలనలో అభివృద్ధి, సంక్షేమం కు అధిక ప్రధాన్యత ఇస్తుందని పి.గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు షేక్ సుభాన్ అన్నారు. మండలంలోని పసుపల్లి గ్రామంలో ఏడాదిలో సుపరిపాలన తొలిఅడుగు కార్య క్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం కరపత్రాలను అందచేసారు. రానున్న నాలుగేళ్ళ పాలనలో మరిన్ని అభివృద్ధికి ప్రాధాన్యతన ఇస్తుందన్నారు. ప్రజల నుండి కూటమి ఏడాది సుపరిపాలనపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డి అనంతకుమారి, పి.గన్నవరం నియోజకవర్గ కో కన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, గూడాల ఫణి, రవణం రాము, చిన్నం బాల విజయరావు, కాసా నాగమల్లేశ్వరరావు, దొమ్మేటి సురేష్, మంద రాజేష్, పసుపల్లి గ్రామ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు పెట్టా కృష్ణ, గుత్తుల నాగరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం కాంట్రాక్టర్ల పై ఉన్న ప్రేమ త్యాగం చేస్తున్న వారిపై లేదా..

- పోలవరం ప్రాజెక్టు వ్యయం పెరుగుతుంది
- త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పెరగదు
- నిర్వాసితులకు అండగా సిపిఎం




**కూనవరం,పెన్ పవర్,జూలై 2 :** పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలంటూ సిపిఎం పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కె శ్రీనివాస్ కు దరఖాస్తును అందించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కట్టే కాంట్రాక్టర్లకు వ్యయం పెరిగినప్పుడు,నిర్వాసితులకు ఎందుకు పెరగదు,కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ నిర్వాసితులపై లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్మాణం వలన ప్రతి ఏడాది వచ్చే వరదలకు ప్రజల కష్టాలు వర్ణనతీతమని,నివాసం ఉంటున్న గృహాలు గోదావరి వరదలకు కూలిపోతున్నాయని,సిమెంట్ గోడలు పగిలిపోతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అయినటువంటి పోలవరం ప్రాజెక్టు కి సర్వం త్యాగం చేస్తున్న ప్రజలపై కూటమి ప్రభుత్వం ఎందుకు ప్రేమ చూపటం లేదని అన్నారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలను గందరగోళంలో పడేసిందని అన్నారు. రైడర్ సర్వే పేరుతో 41.15 కాంటూర్ లెక్కల ప్రకారమే నిర్మాణం అంటున్నారని,కూటమి ప్రభుత్వం నిర్వాసితుల జీవితాలతో ఆటలాడుతుందని, నిర్వాసితులందరూ ఐక్యంతో పోరాడాలని మీ వెంటే ఎర్ర జెండా పట్టి పోరాడతామని పిలుపునిచ్చారు. నిర్వాసితులకు 15 లక్షలు ఆర్ అండ్ ఆర్,ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి అన్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్న భూమికి 2013 చట్టం ప్రకారం తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని,2022 వరదలకు ముంపుకు గురైన అన్ని గ్రామాలకు ప్యాకేజీ ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బోర్రయ,జిల్లా నాయకులు పాయం సీతారామయ్య, మడకం నాగమణి,మండల కమిటీ సభ్యులు తాలూరి శ్రీనివాసరావు,కర్నాటి శ్రీనివాసరావు,సిపిఎం పార్టీ



సీనియర్ నాయకులు తలగాని నాగరాజు,వెంకటేశ్వర్లు,కొండ ఈశ్వర్,మడకం సత్యనారాయణ,కూటూరు సర్పంచ్ బొగ్గ వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే ప్రజా మన్ననలు : ఏఓ జోకా అమృత సేవలు ప్రశంసనీయం




**కిర్లంపూడి, పెన్ పవర్, జులై 2:** ఏ ఉద్యోగి అయినా అంకిత భావంతో పనిచేస్తే ప్రజా మన్ననలు పొందుతారని అటువంటి కోవకే జోకా అమృత చెందుతారని మండల వ్యవసాయ శాఖ అధికారిణిగా జోకా అమృత రైతులకు అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు రైతులు కొనియాడారు. కిర్లంపూడి మండల వ్యవసాయ శాఖ అధికారిణిగా గత 6 సంవత్సరాలుగా రైతులకు తనదైన శైలిలో సేవలందించి ప్రజా మన్ననలు పొంది ప్రత్తిపాడు మండలం వ్యవసాయ శాఖ అధికారిణి గా బదిలీపై వెళుతున్న సందర్భంగా కిర్లంపూడి మండల రైతులు, ఎరువుల షాపులు డీలర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఏఓ నాగం సుధా మాధురి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొని అమృత సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై వెళుతున్న జోకా అమృతను, కిర్లంపూడి ఏఓగా బాధ్యతలు చేపట్టిన నాగం సుధా మాధురిని, ఏఎస్ఓ వెంకటేష్ లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి ఎన్ దైవకుమార్, కంపరపు నాగేశ్వరరావు,గుడాల రాంబాబు, కుర్ల చినబాబు, కాళ్ళ వెంకటేష్,ఆళ్ల నానాజీ,ఆళ్ల బాబులు,మద్దాల మణికంఠస్వామి, నైదాన రవి, దొడ్డా అప్పారావు,పాలెం సర్పంచ్ సంతోష్, వ్యవసాయ శాఖ మండల విస్తరణ అధికారి ఆకుల సురేష్, బదిలీ వెళుతున్న గ్రామ వ్యవసాయ సహాయకులు, పలువురు రైతులు,పాల్గొన్నారు.

## సబ్సిడీపై డ్రోన్ల పంపిణీపై అవగాహన

### ఉంగుటూరు-1 గ్రామ రైతు సేవ కేంద్రంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం




**ఉంగుటూరు, పెన్ పవర్ జూలై 2 :** ఉంగుటూరు-1 గ్రామ రైతు సేవ కేంద్రం వద్ద బుధవారం "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ భాషా మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో నూతన వరి వంగడాలను ప్రోత్సహించడం ద్వారా రైతులు అధిక దిగుబడి పొందవచ్చని పేర్కొన్నారు. అయితే కౌలు రైతులంతా తమకు కౌలు కార్డులు తీసుకోవాలని కోరారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత భాగమైన డ్రోన్ల ఉపయోగాన్ని వివరించారు. అర్హులైన రైతులు సబ్సిడీ పై డ్రోన్ లభించేందుకు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా భీమడోలు సహాయ వ్యవసాయ సంచాలకులు పి. ఉషారాజ్ కుమారి, మండల వ్యవసాయ అధికారి ఎన్.ఎస్. ప్రవీణ్ కుమార్, మత్స్య శాఖ అధికారి మంగారావు, పశు వైద్యురాలు శిరీష, గ్రామ సర్పంచ్ బండారు సింధు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధికారుల బృందం వరి నాట్లు, నారుమడులపై క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.



## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి : పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ భావన



**గంగవరం, పెన్ పవర్, జూలై 2 :** విద్యార్థులు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భావన సూచించారు. బుధవారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య రికార్డులను సిద్ధం చేశారు. బాలికలకు సీజనల్ వ్యాధులైన మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ తదితర వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం డబ్బులు చల్లించాలని నిరసన

### నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ సుంకర శ్రీవల్లి



**గోకవరం, పెన్ పవర్, జూలై 02 :** రబీలో సాగు చేసిన రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్‌తో కలిసి కాకినాడ జిల్లా పరిషత్ కార్యాయం వద్ద ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు నిరసన తెలిపారు. రైతులు ధాన్యం అమ్ముకుని రెండు నెలలు గడుస్తున్నా నేటికీ వారికి డబ్బులు జమ చేయలేదన్నారు. గోకవరం మండలంలో సుమారు 8 కోట్ల రూపాయల వరకు రైతులకు చెల్లించాల్సి ఉందన్నారు. దీనిపై తోటి ఎంపీపీలు, జెడ్పీటీసీలతో కలిసి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి సుంకర వీరబాబు పాల్గొన్నారు.

## దాతల సహకారం మరువలేనిది



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 2 :** దాతలు సహకారం మరువలేనిదని కొండ్రుప్రోలు గ్రామ కార్యదర్శి సుంకర శ్రీనివాస్ అన్నారు. ఆ గ్రామ సచివాలయంలో ఫర్నిచర్ లేకుండా ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే కార్యాలయానికి ఫర్నిచర్ అందించిన దాత వెంకటరామయ్య సహకారం మరువలేనిదని కార్యదర్శి సుంకర శ్రీనివాస్ అన్నారు. కొండ్రుప్రోలు సచివాలయా నికి జనసేన నాయకులు పైబోయిన వెంకటరామయ్య సహకారంతో రూ.50,499 విలువ చేసే టేబుల్, చైర్స్, ఇతర ఫర్నిచర్‌ను బుధవారం అందించారు. ఈ సందర్భంగా దాతలకు సచివాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ కాలనీ జనసేన పార్టీ ఇన్చార్జి కర్రీ సురేష్, జనసేన నాయకులు బొట్ట శ్రీను, పటాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా చెస్ ఛాంపియన్‌ను కలిసిన బీజేపీ నాయకులు



**మండపేట. పెన్ పవర్. జూలై 2 :** ఆసియా చెస్ ఛాంపియన్ గోలి సంధ్యను మండపేట నియోజకవర్గం బిజెపి నాయకులు బుదవారం కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ బిజెపి కో కన్వీనర్ కాంకటాల మురళి కృష్ణ ఆమెను ద్వారపూడి విచ్చేయాలని ఆహ్వానించారు. ఈనెల 10 న మెగా పేరెంట్స్ డే ద్వారపూడి గ్రామంలో జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని కోరారు. విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చి చైతన్య పరచాలని కోరారు. గోలి సంధ్యను విజయవాడ లోని ఆమె స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇన్చార్జ్ చేకూరి రమేష్ వర్మ,బిజెపి సీనియర్ నాయకులు వల్లభనేని రవీంద్రబాబు, మద్దుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వరి విత్తనాలు 90 శాతం సబ్సిడీతో రైతులకు



**కూనవరం, పెన్ పవర్,జూలై 2 :** వ్యవసాయ రైతులకు సబ్సిడీ ద్వారా మండల కేంద్రంలోని జగ్గవరం రైతు భరోసా కేంద్రం నందు స్థానిక సర్పంచ్ కారం పార్వతి,జడ్పిటిసి గుజ్జ విజయ,వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్ దేవి విత్తనాలను అందించారు. రైతులకు 90 శాతం సబ్సిడీతో వరి విత్తనాలు ఎంటియు 1121 రకం,బిపిటి 5204 రకం వరి విత్తనాలను రైతులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బారపాటి ప్రకాష్ రావు,బిజెపి రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకయ్య, జనసేన మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర,పోడియం అప్పారావు,సొసైటీ చైర్మన్ నోముల సత్యనారాయణ,మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, మాదక ద్రవ్యాల సమాచారం కోసం ప్రత్యేక నంబర్లు : ప్రొహిబిషన్ శాఖ

**కాకినాడ, పెన్ పవర్,జూలై 2 :** ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ప్రజల సహకారంతో డ్రగ్స్, లిక్కర్ తదితర మాదక ద్రవ్యాల రహదారి మార్గాలపై కఠినంగా నిఘా పెట్టి, వాటి అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలను అడ్డుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అధికారి ఎం.కె.కుమారి తెలిపారు. ఈ చర్యల భాగంగా డ్రగ్స్, మాదక ద్రవ్యాల రవాణా, నిల్వ లేదా విక్రయాల సమాచారం ఉన్నవారు తక్షణం టోల్ ఫ్రీ నంబర్: 14405 లేదా 9440902400 నంబర్‌లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అధికారులు భరోసా ఇచ్చారు. డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాల రవాణాను అడ్డుకునేందుకు అందరి సహకారం అవసరమని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని నేరాల నివారణకు తోడ్పడాలని అధికారులు పిలుపునిచ్చారు. మీ సహకారం సమాజ ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతుంది. ఎం.కె. కుమారి,డిప్యూటీ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి,కాకినాడ జిల్లా వారు తెలిపారు.

## నేడు ప్రవేట్ పాఠశాలల బంద్



**తాళ్ళపూడి, పెన్ పవర్, జూలై 2 :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రవేట్ స్కూల్ మేనేజ్మెంట్ యూనియన్ వారి నిర్ణయం మేరకు జూలై 3న పాఠశాలల బంద్ పాటిస్తున్నట్లు తాళ్లపూడి ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు తెలియచేశారు. పాఠశాల విద్యా శాఖలో కొందరు అధికారుల ఏక పక్ష నిర్ణయాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రవేట్ పాఠశాల మేనేజ్మెంట్ వారు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే క్రమంలో ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ ఏంఈఓ లు బాలామణి, నెహ్రూజీ లకు బంద్ నోటీస్ ను బుధవారం అందచేశారు.

## పశు వ్యర్థాలతో బురదమయంగా తారు రోడ్డు





**వై రామవరం, పెన్ పవర్, జూలై 2 :** రహదారి పైనే పశు వ్యర్థాలు ఉండడంతో రహదారులు బురద మయంగా మారుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోనికి వెళ్తే వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేటికీ రైతులు పశువులను కట్టడం లేదని, రహదారుల పైన ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడంతో అసలు వ్యర్థాలు విసర్జించడంతో రహదారులు బురద మయంగా తయారవుతున్నాయని వాపోతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రహదారులు బురదమయంగా ఉండడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండలంలో దేవర మడుగుల, చవిటి దిబ్బలు, పనసల పాలెం, వై రామవరం, దాలిపాడు గ్రామాలలో రాత్రి సమయంలో పశువులు రహదారులపైనే ఉంటున్నాయని తెలిపారు. ఆయా పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది పశువుల వల్ల కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుచున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామాలలో పశువులను రైతులు కట్టే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు. ఈ విషయమై వై రామవరం ఎంపీడీవో కే బాపన్న దొరను వివరణ కోరగా బుధవారం చవిటి దిబ్బల గ్రామంలో దండోరా వేయించడం జరిగిందని తెలిపారు. పశువులను కట్ట కుండా, వదిలేసిన యెడల రైతులకు 500 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని దండోరాలో హెచ్చరించడం జరిగిందని తెలిపారు.

### బాలికలు అప్రమత్తంగా ఉండాలి : గంగవరం ఎస్సై వెంకటేష్



**గంగవరం, పెన్ పవర్, జూలై 2 :** బాలికలు అప్రమత్తంగా ఉండాలని గంగవరం ఎస్ఐ వెంకటేష్ సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ ల భద్రత ,స్వీయ రక్షణ పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై బాలికలకు పలు సూచన చేశారు. అలాగే మహిళల భద్రత క్యూఆర్ కోడ్ సర్వే వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు తన వంతు కృషి

### - మండల వ్యవసాయ శాఖ అధికారిణి సుధామాధురి



**కిర్లంపూడి, పెన్ పవర్,జూలై 2:** మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది సహకారంతో రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని కిర్లంపూడి మండలం నూతన వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి అన్నారు. కిర్లంపూడి మండల వ్యవసాయ శాఖ అధికారిణిగా పనిచేసి ప్రత్తిపాడు మండలం బదిలీపై వెళ్తున్న జోకా అమృతకు ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏవో సుధామాధురి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు తెలియజేయడమే కాకుండా, రైతులకు మంచి సలహాలు, సూచనలు అందించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి ఎన్ దైవకుమార్, కంపరపు నాగేశ్వరరావు,గుడాల రాంబాబు, కుర్ల చినబాబు, కాళ్ళ వెంకటేష్,ఆళ్ల నానాజీ,ఆళ్ల బాబులు,మద్దాల మణికంఠస్వామి,నైదాన రవి, దొడ్డా అప్పారావు,పాలెం సర్పంచ్ సంతోష్, వ్యవసాయ శాఖ మండల విస్తరణ అధికారి ఆకుల సురేష్, బదిలీ వెళుతున్న గ్రామ వ్యవసాయ సహాయకులు, పలువురు రైతులు,పాల్గొన్నారు.

## చేతక్ మెరిట్ స్కాలర్ షిప్.. బంజారా భజరంగి భేరి సంఘం ఆధ్వర్యంలో



**టీ నర్సాపురం, పెన్ పవర్, జూలై 2 :** నామవరం తండాలో బంజారా భజరంగి భేరి సంఘం ఆధ్వర్యంలో. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని బాణావతు కిరణ్మయి కి చేతక్ మెరిట్ స్కాలర్ షిప్ను అందించి,తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు మూడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఆధునిక పోటీ ప్రపంచంలో దీటుగా ముందుకు సాగేందుకు, గ్రామీణ ప్రాంతాల్లోని సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ఉన్నత చదువుల వైపుగా ప్రోత్సహించుటకు బంజారా భజరంగీ భేరి తరుపున చేతక్ మెరిట్ స్కాలర్ షిప్ ను అందిస్తున్నామని తెలిపారు. సంఘ నాయకులు ఇస్లావత్ ప్రేమ్ చంద్ మాట్లాడుతూ విద్య ద్వారా మాత్రమే మన తలరాతలు మారతాయని, జీవితం ప్రకాశిస్తుందని ఎన్ని సమస్యలు వచ్చినా విద్యార్థులు విద్యను వదలకూడదని కొనసాగించాలన్నారు. సంఘ నాయకులు ఆలోతు హనుమంతు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యను ఇష్టపడుతూకష్టపడుతూ ప్రణాళికాబద్ధంగా చదివినప్పుడే ఉన్నత ఫలితాలు సాధిస్తారని తెలిపారు. మూడు మహేంద్ర నాయక్, లకావతు ఏసుబాబు నాయక్, విద్యార్థిని తల్లిదండ్రులుబాణావతు మహేష్ రావు నాయక్, బాణావతు సావిత్రి పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయండి వామ పక్షాలు,సిఐటియు పిలుపు




**అల్లవరం, పెన్ పవర్, జూలై 02 :** అమలాపురం సిఐటియు కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల సిఐటియు అనుబంధం జిల్లా కమిటీ సమావేశం త్రివేణి అధ్యక్షతన జరిగింది . జిల్లా నలుమూల మండలాల నుండి వచ్చిన కార్మికులతో మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే సత్యవేణి మండలాల్లో పరిస్థితి సమస్య అడిగి తెలుసుకున్నారు. కొన్ని మండలాల్లో మధ్యాహ్న భోజన కార్మికుల పై రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని కొన్ని మండలాలు అయితే తెలుగుదేశం కూటమి కార్యకర్తలను పెట్టుకోవడం జరుగుతుందని సత్యవేణి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి మాట్లాడుతానని కార్మికులు అన్యాయంగా తొలగిస్తే పోరాటం చేద్దామని కార్మికులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ జులై 9 వ తేదీ దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలు ,కార్మహక్కులు కాపాడడం కోసం కనీస వేతనం కోసం, ఉద్యోగ భద్రత కోసం ,సిఐటియు మరియు కొన్ని కేంద్ర కార్మిక సంఘాలు ఒక రోజు సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని గుర్తు చేశారు. జులై 9వ తేదీ జరిగే దేశభక్తి సమ్మెలో అంబేద్కర్ కోనసీమ జిల్లా 22 మండలాల్లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొవలని పిలుపునిచ్చారు. ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారికి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని. వచ్చిన కార్మికులు తెలియజేశారు. మండలాల్లో కూడా మండల విద్యాశాఖ అధికారికి సమ్మె నోటీస్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. జూలై 9 వ తేదీ ఎవరు వంటలు చేయవద్దని సమ్మెలో పాల్గొవాలని సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరావతి, ఏం భానుమతి ,సుశీల, బొంతు పార్వతి, విజయలక్ష్మి, రెడ్డి పద్మావతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## దేవీపట్నం నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : సీపీఎం డిమాండ్







**దేవీపట్నం,పెన్ పవర్,జూలై2 :** పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారిన దేవీపట్నం మండలంలోని గ్రామాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన ర్యాలీ స్థానిక సీపీఎం కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా ఐటీడీఏ కార్యాలయం వరకు కొనసాగింది.అనంతరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ,కంభం శాంతిరాజులు మాట్లాడుతూ:

పోలవరం ప్రాజెక్టు కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన దేవీపట్నం మండలంలోని చిన్నారిగండి,మూలపాడు, తాళ్లూరు,మడిపల్లి, కచ్చులూరు,కొండమొదలు, తెలిపేరు,మెట్టగూడెం గ్రామాల నిర్వాసితులు తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారు.అయినప్పటికీ ప్రభుత్వం, అధికారులు సకాలంలో స్పందించకపోవడం దురదృష్టకరం అని అన్నారు.

పోలవరం నిర్వాసితుల డిమాండ్లు..

1. నిర్వాసిత కాలనీలకు తక్షణమే మంచినీటి సరఫరా కల్పించాలి.
2. చిన్నారిగండి కాలనీలో బాత్రూములు నిర్మించాలి.
3. చిన్నారిగండి కాలనీకి సంబంధించి బకాయిలో ఉన్న ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సొమ్ము వెంటనే చెల్లించాలి.
4. భూక్షేత్రాల నష్టపరిహారం వెంటనే పూర్తిగా ఇవ్వాలి.
5. కట్టాఫ్ తేదీకి సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన యువతకు పునరావాస ప్యాకేజీ వర్తింపజేయాలి.
6. ఉపాధి హామీ కింద 200 రోజులు పనిదినాలు కల్పించి, రోజుకు రూ.600 కూలీ చెల్లించాలి.
7. తాళ్లూరులో కారిపోతున్న కాలనీలకు వెంటనే మరమ్మత్తులు చేయాలి.
8. ప్రతి కాలనీలో అంగన్వాడి కేంద్రం, పాఠశాల, కమ్యూనిటీ హాల్, గుడి, పశువుల స్థలం ఏర్పాటు చేయాలి.
9. సీసీ రోడ్లు నిర్మించాలి.
10. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి.

ఈ నిరసన కార్యక్రమంలో సోమరాజు, వీరభద్రరెడ్డి, సత్తిబాబు, నాగిరెడ్డి, కొమరం కృష్ణ, మడి గంగరాజు, రామయ్యమ్మ, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.సీపీఎం నేతలు తమ డిమాండ్లను వెంటనే అమలు చేయకపోతే తీవ్రంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## జిల్లా పరిషత్ సమావేశం - ప్రధాన అజెండా అంశాలు





**కాకినాడ, పెన్ పవర్, జూలై 2:** జిల్లా పరిషత్ సాధారణ సమావేశం జరగా , అధ్యక్షత వహించిన జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు బుధవారం పలు కీలక అంశాలపై చర్చలు నిర్వహించారు. ముఖ్యంగా, జిల్లా పరిషత్ ప్రధాన నిధుల కింద చేపట్టిన పలు పనులు, అవి పొందిన మంజూరు, వ్యయం, పురోగతి వంటి వివరాలను సమావేశానికి సమర్పించారు.కీ అంశాలు:2023-24 వరకు జిల్లాలో 847 పనులు ?357 కోట్లకు పైగా మంజూరయ్యాయి. వాటిలో 352 పనులు పూర్తి కాగా, 327 పనులు పురోగతిలో ఉన్నాయి.161 పనులు ప్రారంభం కాకుండా నిలిచిపోయాయి. 7 పనులు రద్దు చేయబడ్డాయి.2023-24 లో మంజూరైన పనుల్లో 406 పనులకు ?177 కోట్లకు పైగా అంచనా వ్యయం ఉంది.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 2023-24 లో మంజూరైన కానీ 31.10.2024 వరకు ప్రారంభం కాని పనులను రద్దు చేయడంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలు సంబంధిత కార్యనిర్వహణ ఇంజినీర్లకు జారీ చేశారు.మిగిలిన పనులపై వేగవంతంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఇతర చర్చ అంశాలు: మగ్నరెగ్స్ కింద కొత్త సీసీ రోడ్లు, జెడ్పీ ప్రధాన నిధులు, ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు, ఆరోగ్య శాఖ పథకాల అమలు స్థితి.యువజన సంక్షేమ విభాగం ద్వారా జిల్లా యువజనోత్సవాలు, రెండు యూత్ క్లబ్బులు ప్రతి గ్రామంలో ఏర్పాటు,వ్యక్తిత్వాభివృద్ధి శిక్షణలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమాల నిర్వహణ. తదుపరి దిశలో చర్యలు: సభలో సభ్యులు పలు సూచనలు చేసి, రద్దు చేసిన పనులకు బదులుగా కొత్త ప్రాజెక్టుల కోసం ప్రణాళిక రూపొందించాలని కోరారు.అలాగే, నిధుల వినియోగంపై పకడ్బందీగా పరిశీలన చేయాలని సమావేశం నిర్ణయించింది.



## సదరం ధ్రువీకరణ పత్రాల కోసం ఈనెల నేటి నుంచి స్లాట్ బుకింగ్

### డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ వివరణ



**పెన్ పవర్, ఉంగుటూరు, జూలై 2 :** విభిన్న వైకల్యాలతో బాధపడుతున్న ప్రతిభావంతుల నిర్ధారణ కోసం సదరం ధ్రువీకరణ పత్రాల స్లాట్ బుకింగ్ నేటి నుండి ప్రారంభమవుతుందని జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. జులై 2025 నుంచి సెప్టెంబర్ 2025 వరకు మూడు నెలల పాటు జరుగనున్న ఈ ప్రక్రియ కోసం, సంబంధిత అర్హులైన వారు తమ గ్రామ/వార్డు సచివాలయాలు లేదా మీ సేవా కేంద్రాల ద్వారా స్లాట్లను బుక్ చేసుకోవచ్చని సూచించారు.

**పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులు ఇలా :** ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (మంగళవారం): శారీరక, మానసిక, బధిరులు, దృష్టి వైకల్యంతో ఉన్నవారికి నూజివీడు ఏరియా హాస్పిటల్ (మంగళవారం): శారీరక, దృష్టి వైకల్యం కలిగిన వారికి కైకలూరు సిహెచ్సి (సోమవారం): శారీరక వైకల్యం ఉన్నవారికి జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి: శారీరక, దృష్టి వైకల్యం కలిగిన వారికి సదరం ధ్రువీకరణ పత్రం అవసరమైనవారు వీలైనంత త్వరగా తమ ప్రాంతంలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు ఉచిత రికార్డ్ బుక్స్ పంపిణీ

### నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్ఛార్జ్ ప్రిన్సిపాల్ డా. బి.వి. శ్రీనివాస్





**పెన్ పవర్, ఉంగుటూరు, జూలై 2 :** నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం ఉచితంగా రికార్డ్ బుక్స్ పంపిణీ చేశామని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి. శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ తీసుకునే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో బోటని, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ వంటి సబ్జెక్టులకు సంబంధించిన రికార్డ్ బుక్స్ అందజేసినట్లు చెప్పారు. విద్యార్థులు సకాలంలో పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

## గండి పోశమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు.... 40 రోజుల్లో రూ.1.02 లక్షల ఆదాయం..





**దేవీపట్నం,పెన్ పవర్,జూలై2 :** మండలంలో గొందూరు గ్రామం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గండి పోశమ్మ తల్లి దేవస్థానంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. గోదావరి నదిలో వరద ప్రవాహం అకస్మాత్తుగా పెరుగుతున్న నేపథ్యంలో,దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో భక్తులు,గ్రామస్థులు,ఆలయ సిబ్బంది సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించారు. గత 40 రోజుల కాలానికి గాను మొత్తం రూ.1,02, 490/- ఆదాయం వచ్చినట్టు అధికారులు వెల్లడించారు.ప్రస్తుతం గోదావరిలో వరద ఉధృతి కొనసాగుతున్నప్పటికీ, భక్తుల తరలి రావడం కొనసాగుతూనే ఉండడం విశేషంగా నిలిచింది. ఆలయ అభివృద్ధికి ఈ ఆదాయం ఉపయోగపడుతుందని దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు.

## పాతకోట సంతలో మాంసం విక్రయాలు బంద్



**వై రామవరం, పెన్ పవర్, జూలై 2 :** మండలంలోని పాతకోట వారపు సంతలో బుధవారం నుండి మాంసం విక్రయాలు బంద్ చేయాలని పంచాయతీ సిబ్బంది వ్యాపారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు భారీగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా డయేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, ముందస్తు చర్యలలో భాగంగా వారపు సంతలో మాంసం, చేపలు విక్రయాలు నిలుపుదల చేయించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ఈ ఆదేశాలను దిక్కరించిన యెడల ప్రభుత్వం వారు తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని మైక్ ద్వారా ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శిని కలిసిన ఏఎంసీ డైరెక్టర్



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 2 :** మండల పరిధిలోని కట్టమూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మజ్జి శ్రీనివాస్ ను పెద్దాపురం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి గుత్తుల సూర్యావతి బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల నిర్వహించిన సాధారణ బదిలీల్లో భాగంగా శ్రీనివాస్ కట్టమూరు గ్రామానికి బదిలీ అయిన విషయం విదితమే. ఈ సందర్భంగా శ్రీనివాస్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు అందరి సహకారం, సమన్వయంతో కట్టమూరు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె కార్యదర్శికి సూచించారు. పంచాయితీ పరిధిలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తుల శ్రీనివాస్, చిట్టూరి సత్యవేణి, కడియాల వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు




**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 2 :** రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలనే లక్ష్యంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని తిరుపతి గ్రామంలో బుధవారం ప్రారంభించారు. తొలుత గ్రామంలో కొలువైన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కూటమి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు జ్యోతుల నవీన్ కుమార్, బోళ్ల వెంకటరమణ, అడబాల కుమారస్వామి, రాజా సూరిబాబురాజు, నూనే రామారావు, ఎలిశెట్టి నాని, కంటే జగదీష్ మోహన్, బదుగు శ్రీకాంత్, మొయిళ్ళ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో వాహన తనిఖీలు ముమ్మరం

### - లైసెన్సు లేకపోతే జరిమానాలు




**రాజవొమ్మంగి, పెన్ పవర్ జూలై 02 :** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగిలో ట్రాఫిక్ నియమాల అమలుపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ సురక్షితానికి ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేసిన ఎస్సై నరసింహమూర్తి, బుధవారం తన బృందంతో కలిసి ప్రధాన రహదారి పైన వాహన తనిఖీలు నిర్వహించారు.ప్రతి వాహనాన్ని ఆపి, డ్రైవింగ్ లైసెన్సు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, వాహన బీమా మరియు ప్యూసీ సర్టిఫికెట్ వంటి ఆధారాలను పరిశీలించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ సరైన పత్రాలు చూపించలేని వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహన చట్టాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై నరసింహమూర్తి మాట్లాడుతూ "ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు గౌరవించాలి. వర్షకాలంలో అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలి. రోడ్లపై అప్రమత్తతే ప్రాణాలకు రక్ష" అని అన్నారు. అంతేగాక, చిన్న తప్పిదం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీయొచ్చని, ప్రతి ఒక్కరు తమ వాహనాన్ని డ్రైవ్ చేసేముందు అన్ని రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. తమ దౌత్యంలో ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.

## ఖరీఫ్ పంటకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

### - జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 2 :** ఖరీఫ్ పంటకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడతామని జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల, తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం కిర్లంపూడి మండలం ముక్కొల్లు బెడ్ రెగ్యులేటర్ ని, గత సంవత్సరం అక్టోబర్ నెలలో వచ్చిన వరదలకు దెబ్బతిన్న ఏలేరు కాలువగట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా శాశ్వత పరిష్కారానికి వ్యవధి సరిపోనందున రైతులకు ఎటువంటి ఆటంకము లేకుండా, సాగునీరు వృధా కాకుండా, ఖరీఫ్ పంటకు సమృద్ధిగా నీరు అందించేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

### - హాజరైన ఎమ్మెల్సీలు, ఉమ్మడి తూ.గో జిల్లా కలెక్టర్లు - అజెండా ప్రారంభంలోనే వైసీపీ సభ్యులు వాక్ అవుట్
### - ప్రజా సమస్యలపై గళం విప్పిన ప్రతిపక్ష సభ్యులు - ప్రజా సమస్యలపై సమాధానం చెప్పాలంటే అధికారులపై ఫైర్
### - అజెండా అంశాలపై చర్చించేందుకు సమయం పెంచాలి.. ఎమ్మెల్సీ సోము



**కాకినాడ పెన్ పవర్ ప్రతినిధి, జూలై 2 :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని సాగునీరు, డ్రైనేజి వ్యవస్థల ధునీకరణకు, డ్రైనేజి బోర్డు పునరుద్దరణకు రాష్ట్ర ప్రభుతాన్ని కోరుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధ వారం కాకినాడలోని జడ్పి సమావేశ మందిరం లో జరిగింది.జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్,తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,డా.బిఆర్ అంబేత్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, నాలుగు జిల్లాల నుండి జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత రాజోలు యంపిపి అధ్యక్షులు కేతా శ్రీనివాసరావు ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటిస్తూ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతర తొలి అజెండాగా వ్యవసాయ శాఖ సమీక్ష చేపట్టగా, రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండున్నర నెలలుగా చెల్లింపులు పెండింగ్ ఉన్నాయని, రైతులు ఖరీఫ్ సాగుకు పెట్టుబడి లేక అల్లాడుతున్నారని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పట్టని రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరును నిరసిస్తూ వైకాపా ప్రజాప్రతినిధులు అందరూ కొద్ది సేపు సభ నుండి వాక్ అవుట్ చేశారు. వారు తిరిగి వచ్చిన అనంతరం మూడూ జిల్లాల సివిల్ సప్లయిస్ అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి కాకినాడజిల్లాలో 80 కోట్లు, బిఆర్ఏ కోనసీమ జిల్లాలో 189 కోట్లు, తూగోజిల్లాలో 130 కోట్లు చెల్లింపులు పెండింగ్ వివరాలను, సత్వర చెల్లింపుకు చేపట్టిన చర్యలను సభ్యులకు వివరించారు. పిడిఎస్ బియ్యాన్ని చేరువలో ఉన్న ఆలమూరు, రామచంద్రపురంలలోని గొడౌన్లలలో కాకుండా, ద్వారపూడిలోని ప్రయివేట్ గొడౌన్ లో నిల్వచేయడం వల్ల ప్రజాధనం వృధా అవుతోందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సభ దృష్టికి తెచ్చారు. ద్వారపూడి కి మార్చడానికి ఎవరు మెప్పు పొందేందుకు నిర్ణయం తీసుకున్నారో తెలియజేయాలంటూ సివిల్ సప్లై అధికారులను తోట నిలదీశారు.రైతులు ఖరీఫ్ కు పెట్టుబడిలేక సతమౌతున్న వేళ నీటిపన్ను కడితేనే సిసిఆర్సీ కార్డులు జారీ చేస్తామని వత్తిడి చేయడం సమంజసం కాదని జడ్పిటీసీ సభ్యులు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు ఖరీఫ్ సాగునీటి ప్రణాళికను వివరిస్తూ గోదావరి మూడు డెల్టాల పరిధిలో 10.13 లక్షల ఎకరాలకు జూన్-1 నుండి నీరు విడుదల చేసామని సభ్యులకు వివరించారు. గోదావరి డెల్టాలకు విడుదలచేసినట్లే, మెట్ట ప్రాంతంలోని ఏలేరు, భూపతిపాలెం, ముసురుమిల్లి ప్రోజెక్టులు, పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్ట్ లు క్రింద ఉన్న 2 లక్షల ఆయకట్టు కూడా జూన్ 1 నుండే ఎందుకు నీరు విడుదల చేయలేదని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులను నిలదీసారు. ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దీనికి పరిష్కారంగా మెట్ట ప్రాంతంలో ప్రత్యేక ఇరిగేషన్ డివిజన్ ఏర్పాటు అవసరమన్నారు. కాలువలలో మానవ విసర్జితాలను వదులుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారయణ ఆగ్రహం వ్యక్తం చేసారు. వీటిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వివరణ ఇస్తూ జూన్-1 నాటికి పురుషోత్తపట్నం వద్ద కనీస నీటి మట్టం స్థాయి 14 అడుగులకు దిగువకు ఉన్నందున ఎత్తిపోతల ద్వారా మెట్ట ప్రాంతానికి నీటి విడుదల సాధ్య పడలేదని, ప్రస్తుతం 14.5 స్థాయికి జలాలు



ఉన్నందున పుష్కర ద్వారా రేపటి నుండి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. అలాగే మిగిలిన మెట్ట ప్రోజెక్టుల నుండి జూలై 15 నుండి నీరు విడుదల చేస్తారన్నారు. ఇరిగేషన్, పంచాయతీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో కాలువలో మానవ విసర్జితాలు కలువకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరిశ్రమల కాలుష్యాలతో తుల్యభాగ నీరు విషతుల్యమౌతోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. తుల్యభాగ కాలుష్యం సమస్యపై పొల్యూషన్ కంట్రోలు బోర్డు పరిశీలన చేస్తోందని, పరిశ్రమలు కాలుష్య నివారణ చర్యలు ఖచ్చితంగా అమలు పరచేలా చర్యలు గైకొంటామని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సభ్యులకు తెలిపారు. కూనవరం డ్రైన్ లో చల్లపల్లి %-% చింతలపూడి లాకుల వరకూ ఉప్పునీరు వెనుకకు తన్నుకు రావడం వల్ల వందలాది ఎకరాల్లో సేద్యం దెబ్బతింటోందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పించాలని డా.బిఆర్అంబేత్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆ జిల్లా ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి కాలువలు, డ్రైన్ల ఆధునీకరణ , డ్రైనేజి బోర్డు అవసరమని పలువురు సభ్యులు ప్రస్తావించగా ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని



కోరదామని జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవరంగా ఆమోదించింది. ఒకే ఆధార్ నంబరుతో మూడు కరెంటు మీటర్లు ఉండటం వల్ల కొంత మందికి తల్లికి వందనం మంజూరు కావటం లేదని, పంచాయితీలకు 2023 నుండి స్టాంపు డ్యూటీ జమకాక జనరల్ ఫండ్ ఉండటం లేదని, రైతులకు ధాన్యం సొమ్ము సత్వరం చెల్లించాలని, గ్రామాల్లో పారిశుద్య పరిరక్షణతో సీజనల్ వ్యాదులను నివారించాలని, మండలాల్లో చేసిన వివిద పనులకు చెల్లింపులు జరపాలని జడ్పిటీసీ సభ్యులు కోరారు. రౌతులపూడి మండలంలోని గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు 2 వారాలు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ వైద్యఆరోగ్య అధికారులను ఆదేశించారు. ఆ గ్రామాలకు కనీసం 108 ఏర్పాటు చేయాలని సమావేశంలో తెలిపారు. ఏలేశ్వరం జడ్పిటిసి మాట్లాడుతూ రమణయ్యపేట ఏలేశ్వరం రోడ్డు ఆర్ అండ్ బి రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ టెండర్లు ఇచ్చి ఉన్నట్లు తెలిపారు. నిధులు రిలీజ్ కాగానే రోడ్డు పనులు త్వరగా జరుగుతాయి అని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే మారేడుమిల్లి గ్రామంలో బడి పిల్లలు. పూరి పాకల్లో చదువుతున్నారని అధికారుల దృష్టికి తీసుకు రావడం జరిగింది. ప్రాజెక్ట్ అధికారి స్పందించలేదంటూ స్థానిక జడ్పిటిసి అక్కడి సమస్యలపై ఆవేదన వ్యక్తం చేశారు.సమావేశంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ ఒకప్పుడు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రస్తుతం 305కోట్ల ఆర్థిక భారంతో అన్ని జిల్లాల కంటే అట్టడగున ఉందని, రుణాల రికరవరీలో ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించి బ్యాంకు పూర్వవైభవం కల్పించాలని కోరారు. అలాగే బ్యాంకు స్థలంలో ఉన్న దురాక్రమణలను తొలగించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత జడ్పీటీసిలు తెలియజేసిన సమస్యలపై అధికారులు సత్వరం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ అనంత ఉదయబాస్కర్ కోరారు. సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రజలు ఎదుర్కోంటున్న వివిధ సమస్యల పరిష్కారాని ఫలవంతమైన చర్చ జరిగిందని, ఇందుకు సభ్యులు, అధికారులకు జడ్పి చైర్మన్ వేణుగోపాలరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అంశాల పరిష్కారంపై అధికారుల దృష్టి పెట్టాలి

### - జేసీ రాహుల్ మీనా





**కాకినాడ పెన్ పవర్, జూలై 2 :** జిల్లాలోని రెవెన్యూ అంశాల పరిష్కారంషపై అధికారులు ప్రత్యేక దృష్టి సకాలంలో పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జేసీ రాహుల్ మీనా.. జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావుతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు సమీక్ష నిర్వహించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో రెవెన్యూ అంశాలపై అందిన అర్జీల పరిష్కార పురోగతి, హౌస్ సైట్స్ వెరిఫికేషన్, అందరికీ ఇళ్లు, రీ సర్వే జాయింట్ ఎల్పీ, పట్టా సబ్ డివిజన్స్, కుల ధ్రువీకరణ పత్రాల తనకి, ఫ్రీ హోల్డ్, నీటు తీరువ పన్ను వసుల్లు, ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల తనిఖీ, పీ-ఫోర్ వంటి అంశాలపై జేసీ అధికారులతో చర్చించి మండలాల వారిగా పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ.. ప్రతి వారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఎక్కువ దరఖాస్తులు రెవెన్యూ అంశాలకు సంబంధించినవె ఉంటున్నాయన్నారు. ఈ అర్జీల పరిష్కారానికి క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సక్రమంగా ఉన్న, అభ్యంతరం లేని భూములకు క్రమబద్ధీకరణను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రాముఖ్యంగా రీ సర్వే, జాయింట్ ఎల్పీ లపై వచ్చిన దర ఖాస్తులను గడువులోగా పురస్కరించా లని ఆయన అధికారులు ఆదేశించారు. న్యాయ స్థానాలకు,జాతీయ రహ దారులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో బీఎల్వోలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలన్నారు. అవసరమైన చోట కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు పెంచాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నీటి తురువా వసూళ్ల నూరు శాతం పూర్తి చేయాలని జేసీ అధికారులను ఆదేశించారు.సమావేశంలో కేఆర్ఆర్సీ డిప్యూటీ కలెక్టర్ రత్నకుమారి, ఏడీ సర్వేకె.శ్రీనివాసు, కాకినాడ , పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన పథకంపై అలసత్వం వద్దు

### - ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, లక్ష్మి రెడ్డి హెచ్చరిక





**కాకినాడ/కరప, పెన్ పవర్,జూలై 2 :** కాకినాడ జిల్లా ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, లక్ష్మి రెడ్డి కరప మండలం లోని పలు అంగన్వాడి కేంద్రాలు, జడ్పీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథక అమలు పై సడలింపు లేదని, అధికారులు, సిబ్బంది జాగ్రత్త వహించాలని స్పష్టం చేశారు. పర్యటనలో భాగంగా వారు కోరుపల్లి అంగన్వాడి సెంటర్ పరిశీలించగా, సూపర్వైజర్ పర్యవేక్షణ లోపం, గుడ్ల నిల్వ లోపాలు వంటి సమస్యలు కనిపించాయి. వెంటనే టీచర్, సూపర్వైజర్లకు శోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు.తరువాత కోరాడ, వాకాడ గ్రామాల అంగన్వాడి కేంద్రాలు పరిశీలించి, మధ్యాహ్న భోజనం పథకాన్ని సమీక్షించారు. కోరాడ జడ్పీ హైస్కూల్ లో విద్యార్థులతో మాట్లాడి భోజనం గురించి వివరాలు సేకరించారు. గుడ్ల తనిఖీ సందర్భంగా పాడైన గుడ్లు ఉన్నట్టు గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, అందించిన బియ్యం నాణ్యత పై ఆక్షేపాలు వ్యక్తం చేశారు. సన్న బియ్యం ఇవ్వాల్సిన చోట దద్దు బియ్యం వాడుతున్నారని గుర్తించి, హెడ్ మాస్టర్, ఇంచార్జ్కి శోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.అంతేకాదు, సివిల్ సప్లైస్ మండల్ లెవెల్ స్టాక్ పాయింట్లను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ పర్యటనలో సివిల్ సప్లైస్, విద్యాశాఖ, ఎస్సీ, బీసీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కచ్చితంగా అమలు చేయడంలో అన్ని విభాగాలు నిర్లక్ష్యం లేకుండా ఉండాలని ఆహార కమిషన్ సభ్యులు హెచ్చరించారు.


## కాజులూరు మండలంలో వికసిత భారత్ 2047 పథకాలపై అవగాహన

### - బీజేపీ ఆధ్వర్యంలో సేవా సుపరిపాలన కార్యక్రమం




**కాజులూరు, పెన్ పవర్,జూలై 2 :** భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో వికసిత భారత్ 2047 లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు, కాజులూరు మండలం చేదువాడ గ్రామంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అంశాలు:ప్రధాన మంత్రి 11 సంవత్సరాల అమృతకాలం సేవా సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పలు కేంద్ర పథకాల వివరాలను పాంప్లెట్ల ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి మండల బీజేపీ అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షత వహించారు. 70 ఏళ్ల పైబడి వృద్ధులు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డును తప్పక తీసుకోవాలని, ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం వైద్య బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నదని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ కింద అర్హులందరికీ గృహాలు మంజూరవుతున్నాయని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. హాజరైన ముఖ్యులు:ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ పరిరక్షణ కో కన్వీనర్ సలాది వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, గ్రామ ప్రజలు, మహిళా మూర్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సందేశం:మోడీ ప్రభుత్వ పథకాలు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని, ప్రజలు అవగాహన పెంపొందించుకుని కేంద్ర పథకాల ఫలాలను పొందాలని బీజేపీ నేతలు పిలుపునిచ్చారు.

## దామనపల్లి ఆశ్రమ పాఠశాలలో అవగాహన సదస్సు..



**దేవీపట్నం,పెన్ పవర్, జూలై2 :** దేవీపట్నం మండలంలోని దామనపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళలపై నేరాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవీపట్నం ఎస్సై షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఎస్సై షరీఫ్ మాట్లాడుతూ....మహిళలు తమకు ఎదురయ్యే వేధింపులు, దాడులు వంటి ఘటనలపై భయపడకుండా ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.నేరాలను నివారించడంలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు చైతన్యవంతంగా వ్యవహరించాలని కోరారు. మహిళలపై జరుగుతున్న నేరాలు,ఇంటర్నెట్ ద్వారా వచ్చే మోసాలు,సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై వివరంగా వివరణ ఇచ్చారు. సామాజిక అవగాహన కల్పించే విధానాలు,సమస్యల పరిష్కార మార్గాలపై వారి అభిప్రాయాలను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో 87వ వార్డ్ను మొదటి స్థానంలో నిలబెడతా

శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం





**గాజువాక పెన్ పవర్, జూలై 02** జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో కణితి రజకలవీధిలో సీసీ ఫ్లోరింగ్ మరియు వడ్లపూడిలో సామాజిక భవనం స్లాబ్ ఎక్స్టెన్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ జీవీఎంసీ నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయిస్తున్నామని, వార్డ్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని దిన దిన అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో మన వార్డ్ ని అభివృద్ధి చేసి మొదటి స్థానంలో నిలబెడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు,బీజేపీ నాయకులు బోండా ఎల్లాజీ, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, జీవీ రమణ, మురళి,పోతల కృష్ణ, బొడ్డేటి దేవుళ్ళు,ఆదినారాయణ, కళ్యాణ్ చక్రవర్తి, సుందర్ సునీల్, కర్రి కృష్ణ, గ్రామ పెద్దలు కన్నంరెడ్డి తాతనాయుడు, కర్ణం వెంకటరావు, జెరరిపోతుల ఈశ్వరరావు, మింది గోవింద, జెరరిపోతుల అప్పారావు,దాసరి శ్రీను, దాసరి శివ,సేనాపతి సింహాచలం, నాయుడు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖకు న్యాయం జరగాలి :

కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూలై 02** :కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా విశాఖ వాసి పివిఎన్ మాధ వ్ నియమితులైనందుకు అభినందనలు తెలియజేస్తునామని కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ వాసిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం కాకుండా కాపాడాలని, గనులు కేటాయించేలా చూడాలని, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్ వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, రైల్వే జోన్ పూర్తి చేసేలా కృషి చేయాలని ఆమె బీజేపీ నూతన అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కి విజ్ఞప్తి చేసారు.

# చింతపల్లి ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు





**చింతపల్లి పెన్ పవర్ జులై 2 :**చింతపల్లి ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జల్లి హలియా రాణి, కవడం ఈశ్వరరావు సూపరింటెంట్ తో చర్చించిఆస్పత్రిలో అందుతున్న సేవలు గురించి మరియు రోగులకు అందుతున్న సేవలు కోసం అడిగి తెలుసుకున్నారు స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉండటం వలన రోగులు తాకిడి ఎక్కువగా ఉండటం వలన మనకు ఈ బిల్డింగ్ సరిపోవడం లేదు మరియు రోగులకి సేవలందిస్తున్న డాక్టర్స్ కి కనీసం ఓపి చూడడానికి కూడా రూములు లేకపోవడం దారుణమని అలానే స్టాఫ్ కి డాక్టర్స్ కి చింతపల్లి గ్రామంలో సరైన ఇల్లు లేక కోటర్స్ లేక ఇబ్బంది పడుతున్నారు అని , రోగులకు అందుతున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని ఇద్దరు పేర్కొన్నారుఈ విషయాన్ని గౌరవ చైర్మన్ మన పాడేరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడానికి మా వంతుప్రయత్నంచేస్తామనితెలిపారుఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ ఇంద్ర ప్రియాంక డాక్టర్ లావణ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ డెంగ్యూ మాసోత్సవాలు డెంగ్యూ నివారణపై ప్రతిజ్ఞ




**ములగాడ, పెన్ పవర్ , జూలై 02** :జీవీఎంసీ జోన్ – 5బి మల్కాపురం ఏరియా మలేరియా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీహరిపురం మహాత్మాగాంధీ వాణిజ్య సముదా యం సమీపంలో నిర్వహించిన జాతీయ డెం గ్యూ మాసోత్సవాలను స్థానిక మలేరియా ఇని స్పెక్టర్ డి రవికుమార్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో డెంగ్యూ గురించి అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వంలోని ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రి త్వ శాఖ చేపట్టిన జాతీయ డెంగ్యూ మాసోత్స వాలు ప్రతీ సంవత్సరం 'జులై ఒకటవ తేదీ నుండి జులై 31వ తేదీ వరకూ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల రోజులు తమ ప్రాంతంలో గల ఏడు వార్డులలోను వ్యాధి నివారణకు తీసుకున్న చర్యలు, విస్తృతంగా వ్యాపించకుండా నియంత్రించడానికి ప్రభుత్వ ప్రణాళిక గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా డెంగ్యూ ఇన్ఫెక్షన్లు విపరీతంగా పెరిగాయని ప్రతీ సంవత్సరం 100-400 మిలియన్ల ఇన్ఫెక్షన్లు సంభవిస్తున్నా యన్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది ఈ డెంగ్యూ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉన్నందున డెంగ్యూ లక్షణాలు సంకేతాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయన్నారు.డెంగ్యూ అనేది దోమల ద్వారా వ్యాపించే వ్యాధి కావున ప్రజలు అక్కడ నిలిచిన నీటిని తొలగించి దోమల నివారణ మందులను వాడాలని సూచించారు. ఈ ప్రాణాంతక డెంగ్యూ వ్యాధి నుండి తమను, ఇతరులను రక్షించుకోవడానికి ప్రతీ ఒక్కరూ సీజనల్ వ్యాధుల నివారణపై తగిన అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. డెంగ్యూ కాలానుగుణం గా ఉంటుందని వర్షాకాలంలో అంటే జూలై నుండి నవంబర్ నెల వరకు డెంగ్యూ మహమ్మా రి విజృంభిస్తుందన్నారు. ప్రజలు తమ పరిసరాలలో, ఇంటి లోపల, డాబాలపైన నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం డెంగ్యూ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్ వైజర్ డి శ్రీనివాసరావు ఇతర మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు 16 కొత్త బైకులు: ఎస్పీ తుహిన్ సిన్హా







**అనకాపల్లి, పెన్ పవర్,జూలై 2:** జిల్లాలో రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణను పటిష్టం చేసే లక్ష్యంతో అనకాపల్లి జిల్లా ట్రాఫిక్ పోలీసులకు 16 కొత్త మోటార్సైకిళ్లను కేటాయించారు. మంగళవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న ఈ బైకులను అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించారు.

రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుంచి మంజూరైన ఈ వాహనాల్లో 15 టీవీఎస్ అపాచీ, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ ఉన్నాయి. ఈ బైక్లకు సైరన్లు, బ్లింకర్లు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, క్రౌడ్ కంట్రోల్ టెక్నాలజీ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ఈ కొత్త బైకుల ద్వారా పోలీసులు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్లు జరిగిన ప్రదేశాలకు వేగంగా చేరుకోగలరు. ముఖ్యంగా, ఫోర్-వీలర్లు వెళ్లలేని ప్రాంతాల్లోనూ త్వరగా స్పందించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి" అని అన్నారు. రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలను కూడా బలంగా చేపడతామని, ప్రజలు రోడ్డు నియమాలను పాటించి సహకరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం. శ్రావణి, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న దాడి రత్నాకర్



**అనకాపల్లి, పెనపవర్, జులై 2:**తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ గవరపాలెం దాడి వారి వీధి, కర్రి పెద్దయ్య వీధి, కర్రీ పైడి వీధి, రచ్చరాల, విజ్ఞాన సమితి వీధులలో ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పాలనపట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం, ఎన్టీఆర్ పెన్షన్ భరోసా, ఏడాదికి మూడు సిలిండర్లు వంటి పథకాలన్నీ అందుతున్నాయని తెలియజేశారు. ఇటువంటి పాలనకే తాము ఎల్లప్పుడూ ఓటు వేస్తామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం







**వర్క్ స్టాఫ్ ఆర్డర్ తో నిలిచిన పనులు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 2:**జీవీఎంసీ జోన్ 2 పరిధి 11వ వార్డు పార్వతీ నగర్ లో సుమారు 150 చదరపు గజాల స్థలంలో సెల్లార్ నిర్మాణం తో మూడుఅంతస్తుల భవన నిర్మాణం చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణంపై 15 వ నెంబర్ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీని వివరణ కోరగా భవన నిర్మాణానికి ప్లాన్ ఉన్నదని శనివారం నిర్మాణం జరిగిందని వర్క్ స్టాప్ ఆర్డర్ తో పనులు నిలుపుదలు చేశామని, వర్క్ ఆర్డర్ తెచ్చుకునే వరకు తీసుకుని వచ్చేవరకు పనులు ప్రారంభించవద్దని చేపట్టవద్దని నిర్మాణదారునికి తెలియజేసినట్లు ఆమె తెలిపారు.

నిర్మాణదారులు భవన నిర్మాణాలు తీసుకున్నా అనుమతులు వేరు నిర్మిస్తున్న నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉండడం, సెల్లార్ నిర్మాణం చేపట్టి అధికారులు వర్క్ స్టాపు ఆర్డర్ ఇవ్వడంతో ధ్వారాన్ని మూసివేశారు, మూడంతస్తుల నిర్మాణం భవన నిర్మాణానికి ఒకే ప్రవేశ ద్వారం ఉండడం, ఐదు లేక ఆరడుగుల ఇరుకు మార్గంలో బహులంతస్తు నిర్మాణం చేపట్టడం పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు భవన నిర్మాణం పై పూర్తి విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# అల్లూరి జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం



స్టాప్ రిపోర్టర్.పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 2: అల్లూరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు జూలై 4, 2025 (శుక్రవారం) మధ్యాహ్నం 2 గంటలకు పాడేరు వి.ఆర్. ఫంక్షన్ హాల్లో అత్యవసర పార్టీ సమావేశం నిర్వహించబడుతుంది.ఈ సమావేశానికి పాడేరు శాసన సభ్యులు మరియు జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షత వహించనున్నారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ కురుసల కన్నబాబు,అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డెడ ప్రసాద్,పార్లమెంట్ సభ్యురాలు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు మరియు మాజీ శాసన సభ్యులు పాల్గొననున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీటిసి సభ్యులు, సర్పంచులు, సీనియర్ నాయకులు తప్పక హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ క్యాంప్ కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

# బిందు సేద్యం పరికరాలకి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

**స్టాప్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 2:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రైతులకి ఊరటనిచ్చే విధంగా బిందు సేద్యం పరికరాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమయ్యింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి గాను అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2000 హెక్టార్ల భూమిపై సూక్ష్మ సేద్యం చేపట్టేందుకు పథకాన్ని ప్రారంభించిందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా బిందు (డ్రిప్) మరియు తుంపర్ల (స్ప్రింక్లర్) సేద్య పరికరాలను రైతులకు రాయితీ ధరలపై అందజేయనున్నారు.

**రాయితీల వివరాలు ఇలా ఉన్నాయి:**

డ్రిప్ సేద్యానికి 5 ఎకరాల్లోపు భూమి గల ఎస్సీ/ఎస్టీ రైతులకు 100% రాయితీ.5-10 ఎకరాల భూమి గల ఎస్సీ/ఎస్టీ రైతులకు 90% రాయితీ.5 ఎకరాల్లోపు భూమి గల ఇతర రైతులకు 90% రాయితీ.5-10 ఎకరాల భూమి గల ఇతర రైతులకు 70% రాయితీ.12.5 ఎకరాల పైబడి భూమి గల పెద్ద రైతులకు 50% రాయితీ.తుంపర్ల సేద్యం (స్ప్రింక్లర్ ఇరిగేషన్)కు

చిన్న, మధ్య తరహా మరియు ఇతర రైతులకు 50% రాయితీ పై స్ప్రింక్లర్ సెట్లు అందుబాటులో ఉంటాయి.ఈ పథకం ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించడం సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ సేద్యం వలన సాగు ఖర్చులు తగ్గడంతో పాటు, నాణ్యమైన ఉత్పత్తి మరియు అధిక నికర ఆదాయం పొందవచ్చున్నారు

**అర్హత గల రైతులు దరఖాస్తు చేయవలసిన పత్రాలు:ఆధార్ కార్డు ప్రతినకలు,సాగు భూమి యొక్క 1బి,బ్యాంకు పాస్‌బుక్ కాపీ,ఎస్సీ/ఎస్టీ రైతులు అయితే కుల ధృవీకరణ పత్రం,మొబైల్ నెంబర్.**

రైతులు సమీప రైతు సేవా కేంద్రం ( ఆర్.బి.కె) వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. అంతేగాక, 7 సంవత్సరాల కిందట రాయితీపై సూక్ష్మ సేద్యం పరికరాలు పొందిన రైతులు కూడా మళ్లీ ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.మరింత సమాచారం కోసం జిల్లా మైక్రో ఇరిగేషన్ ఆఫీసర్ ఎ.బి. రాజశేఖరం (ఫోన్: 7995087036), ఇంజినీరింగ్ అధికారిణి పి. ధారలక్ష్మి (ఫోన్: 9553443946) లేదా సంబంధిత ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించవచ్చు.ఈ అవకాశాన్ని జిల్లా రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు



# అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా టూరిజం ప్రాజెక్టులు

- భవిష్యత్తు అవసరాల దృష్ట్యా స్టార్ రేటింగ్ కలిగిన 10 వేల రూములు అందుబాటులోకి రావాలి
- విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల అధికారులతో సమీక్షించిన స్పెషల్ సీఎస్ అజయ్ జైన్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 02 :** అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్టణంలో టూరిజం ప్రాజెక్టుల రూపకల్పన జరగాలని, భవిష్యత్తులో నిర్వహించబోయే ప్రతిష్టాత్మక కార్యక్రమాల నిమిత్తం స్టార్ రేటింగ్ కలిగిన 10 వేల రూములు అందుబాటులోకి రావాల్సి ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పేర్కొన్నారు. బుధవా రం జిల్లాకు విచ్చేసిన ఆయన విజయ నగరం, విశాఖపట్టణం జిల్లాల అధికారులతో స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావే శమయ్యారు. తొలుత ఉమ్మడి జిల్లాల్లో చేపట్ట బోయే టూరిజం ప్రాజెక్టులపై సమీక్షించి తగిన సూచనలు చేశారు. విజయనగరం జిల్లా భోగా పురం మండల పరిధిలో నిర్మించబోయే ఒబేరా య్ హోటల్, విశాఖపట్టణం జిల్లా భీమి లి మండల పరిధిలోని అన్నవరంలో నిర్మించబో యే మై ఫెయిర్స్ హోటల్ నిర్మాణాలకు అవసర మైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన చేప ట్టాలని, నిర్ణీత సమయంలోగా ఆయా కంపెనీల కు భూమిని అందజేయాలని ఉమ్మడి జిల్లాల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కనెక్టింగ్ రోడ్లను వేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించా లని సూచించారు. గోస్తనీ నది నుంచి పైప్ లైన్ల ద్వారా ఆయా హోటళ్ల తాగునీటి అవసరాలకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూసేకరణ ప్రక్రియ, ఇతర సాంకేతిక అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇతర అంశాల్లో ఆయా కంపెనీల యాజమాన్యాలకు నిబంధన లకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాల అధికారు లు పూర్తి సహాయ, సహకారాలు అందించాలని సూచించారు.అనంతరం విశాఖపట్టణం జిల్లా లో చేపట్టబోయే టూరిజం ప్రాజెక్టులు, పర్యాటక శాఖ పరిధిలో ఉన్న భూముల క్రమబద్ధీకరణ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భవిష్య త్తులో వినూత్న రీతిలో పర్యాటకులను ఆకర్షిం చే విధంగా ప్రాజెక్టులు చేపట్టాలని అధికారుల ను ఆదేశించారు. నగర పరిధిలోకి వచ్చే పర్యా టకులకు స్థానిక టూరిస్ట్ స్పాట్లు తెలిసేలా విరివిగా హోర్డింగ్లు పెట్టాలని, ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, క్రూయిజ్, ఇతర విభిన్న టూరిజం ప్రాజెక్టుల గురించి అందరికీ అవగాహన కలిగే అధికార యంత్రాంగం వినూ త్న రీతిలో చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. పర్యాటకుల సంఖ్య పెరిగేలా, స్థానికంగా ఎక్కువ రోజులు గడిపేలా చర్యలు తీసుకో వాలన్నారు. హోటళ్లలో ఆక్యుపెన్సీ పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమీక్షలో భాగంగా ఆర్కె బీచ్, రుషికొండ, మధురువాడ, భీమిలి, కాపులుప్పాడ, దబ్బంద, యెండాడ, యారాడ తదితర ప్రాంతాల్లో చేపట్టబోయే ప్రాజెక్టులపై, భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పెషల్ సీఎస్ కు వివరించారు.

ఈ సమావేశంలో విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ తో పాటు, వీఎంఆర్డీఏ కమిషనర్ కె. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జేసీ కె. మయూర్ అశోక్, విజయనగరం జేసీ సేతుమాధవన్, ఒబేరాయ్, మై ఫెయిర్స్ హోటళ్ల ప్రతినిధులు శంకర్, మనోజ్, విజయనగరం ఆర్డీవో కీర్తి, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, టూరిజం ఆర్డీ జగదీశ్, టూరిజం అధికారిణి మాధవి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్యాంబాబు, వివిధ విభాగాల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కుష్టు వ్యాధి, టి బి నియంత్రణ అధికారిపర్యటన

- లోతుగడ్డ పి.హెచ్.సి ఆకస్మిక తనిఖీ
- డాక్టర్ ఎం.కిరణ్





**చింతపల్లి పెన్ పవర్ జూలై 02:-**

అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ అధికారి %ü% జిల్లా కుష్టు వ్యాధి, ఎయిడ్స్ టి బి నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లొతుగెడ్డని అకస్మికంగా సందర్శించి యున్నారు. పి. హెచ్. సి పరిధిలోని క్షయ వ్యాధితో బాదపడుతున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. క్షయ రోగుల చికిత్స రికార్డులను, మందులను తనిఖీ చేశారు. క్షయవ్యాధి రోగులకు వైద్య అధికారి పర్యవేక్షణలో చికిత్స అందించాలని మరియు వైద్య అధికారి ఆధ్వర్యంలో మందులు అందించాలని సూచించారు.

ప్రయోగశాలలో ఔషధ పంపిణీ మరియు పరీక్షలు చేయడం ద్వారా క్షయ రోగిని పర్యవేక్షించాలని ఫార్మసిస్ట్ మరియు ల్యాబ్ టెక్నీషియన్‌కు సూచించారు మరియు ప్రతి కాంటాక్ట్ ను పరీక్షించి సరిగ్గా చికిత్స చేయాలి. మండల టి బి యూనిట్ లు గుర్తించిన క్షయ రోగులను సందర్శించి సకాలంలో మందులు పంపిణీ చేయాలని మరియు ఏవైనా సమస్యలు ఉంటే టి బి యూనిట్ యొక్క మెడికల్ ఆఫీసర్ తెలియజేయాలని సూచించారు.

ప్రతి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్ వైజర్)శిబిరాన్ని సందర్శించి, ఆ నిర్దిష్ట గ్రామంలోని సి హెచ్ ఓ మరియు ఆశ వర్కర్లు నమూనాలను సేకరించాలని కి సూచించారు.

ఈ కార్యక్రమంలో పి. హెచ్. సి వైద్యాధికారి డా. జానకి గారు, డా. శివప్రసాద్ ఫార్మసిస్ట్ సుధారాణి, చింతపల్లి టిబి యూనిట్ ప్రసాద్ మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు

# ముడసర్లోవ రిజర్వాయర్ నీటి సంరక్షణకు చర్యలు చేపడుతాం







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 2:** కలుషితమవుతున్న ముడసర్లోవ రిజర్వాయర్ త్రాగునీరు పరిరక్షణకు చర్యలు చేపట్టనున్నామని ముడసర్లోవ రిజర్వాయర్ చుట్టూ ప్రహరీ నిర్మించడం జరిగిందని దానికి అనుగుణంగా ఇంజనీరింగ్ విభాగంతో మాట్లాడి గుర్తించిన ప్రాంతాలలో ఇనుప కంచె వేసేందుకు చర్యలు చేపడతామని వర్షాకాలం కావడంతో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా కాలువలో పూడిక తీత పనులు కార్మికులతో చేపట్టామని జీవీఎంసీ జోన్ 2 జోనల్ కమిషనర్ కనకమాలక్ష్మి తెలియజేశారు.ఏ ఎం హెచ్ ఒ డాక్టర్ కిషోర్ కుమార్. పర్యవేక్షించారు.11వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ సమ్మి బంగారు బంగార్రాజు. చంద్రశేఖర్ వాటర్ వర్క్స్ సచివాలయ ఎమ్యూనిటీ సెక్రటరీలు జివిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

**జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి**

# జీవిత ఖైదీలు పరివర్తనతో సమాజంలోకి వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం.





- తునిలో హెచ్. పి. సీ.ఎల్. పెట్రోల్ బంక్ ప్రారంభం
- రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత
- తుని శాసనసభ్యురాలు యనమల దివ్య

**పాయకరావుపేట పెన్ పవర్ జులై 3:** జీవిత ఖైదీలుగా జైల్లో ఉన్న వారు మంచి పరివర్తనతో సమాజంలోకి వెళ్లాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం అని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక సబ్ జైలు వద్ద నూతనంగా నిర్మించిన హెచ్పిసిఎల్ పెట్రోల్ బంక్ ను హెూం మంత్రి అనిత శాసనసభ్యురాలు యనమల దివ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసిందని రాష్ట్రంలో ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా అధిక సంఖ్యలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకా ఏర్పాటు చేయవలసిన ఉందని దానికి కావలసిన నిధులు కావాలని పోలీస్ శాఖ తెలియజేసింది అన్నారు త్వరలోనే పూర్తిస్థాయిలో నిధులు కూడా కేటాయించి రాష్ట్రమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఏ తప్పు జరగకుండా చూసుకోవడమే తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్దేశం అని సందర్భంగా తెలియజేశారు ఇప్పటికే పెట్రోల్ బంకులు కాకినాడ జిల్లాలో నాలుగు బంకులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, సబ్ జైలు సిబ్బంది,నాయకులు యనమల రాజేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు,పేట మండల అధ్యక్షులు చెంచులు పద్దు, యాళ్ల వరహాలు, జూ రెడ్డి ప్రసాద్, మంజులూరి దుర్గాప్రసాద్, పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- భీమిలి ఎమ్మెల్యే గంటా





**భీమిలి, పెన్ పవర్ జులై 02. :**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. సుపరిపాలన - తొలి అడుగు కార్యక్ర మాన్ని బుధవారం భీమిలి మండలం అన్నవ రం, ఎర్రయ్యపాలెంలో ఆయన ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి టీడీపీ అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి గురించి ఎమ్మెల్యే వివరించారు. పెన్షన్లు, తల్లికి వందనం, మత్స్య కార భరోసా.తదితర పథకాలు అందుతున్నా యా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్నప్పటికీ తల్లికి వందనం ఇవ్వలేదని ఒక మహిళ ఫిర్యాదు చేయగా.. ఎందుకు ఇవ్వలేదో తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి పరిష్కరించాలన్నారు. అనంతరం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో వంట పాత్రలను పంపిణీ చేశారు. భీమిలి నియోజకవర్గంలో మొత్తం 146 కేంద్రాలకు వంట సామాగ్రి అందిస్తున్నట్టు అధికారులు చెప్పారు. అంగన్వాడీలో సరఫరా చేస్తున్న చిక్కీ, ఖర్జూరం రుచి చూసి ఎమ్మెల్యే గంటా సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణరావు, చిన్న అప్పన్న, సరగడ అప్పారావు, గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, పొట్నూరు రాము, బి.ఎల్లయ్య, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్లో కేసులు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టాలి

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జులై 02.** :విజయనగరం జిల్లాలో జూలై 5న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ జూలై 2న ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - ఈ నెల 5న జిల్లాలోని వివిధ న్యాయ స్థానాల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కారం (రాజీ) అయ్యే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు చేప ట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషను పరిధిలో నమోదైన కేసుల్లో ఇరు వర్గాలు రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ కేసులు, ఇతర కాంపౌండు కేసులను ముందుగా గుర్తించాల న్నారు. ఆయా కేసుల్లో ఇరు వర్గాలతో సంప్ర దించి, సమావేశాలు నిర్వహించి, వారు రాజీ అయ్యే విధంగా మానవతా దృక్పదంతో వ్యవ హరించాలన్నారు. ఇందుకుగాను పోలీసు స్టేష ను స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ రోజూ లోక్ అదాలత్లో పరిష్కారమయ్యే కేసులను సంబంధిత అధికా రులను పర్యవేక్షించాలని, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. కేసుల్లోని ఇరు వర్గాలపై ఒత్తిడి లేకుండా, సహకారాత్మక వాతావరణంలో రాజీ అయ్యేలా వారిని ప్రోత్సహించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తే కేసులు త్వరగా, సానుకూలంగా రాజీ అయ్యే అవకాశాలు పెరుగుతాయన్నారు. ఎక్కు వ కేసులు లోక్ అదాలత్లో పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టడం వలన న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు. అదే విధంగా నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎగ్జిక్యూట్ చేయడం లో సంబంధిత పోలీసు అధికారులు చొరవ చూపాలన్నారు. వారంట్లను ఎగ్జిక్యూట్ చేసేందు కు ప్రత్యేక బృందాలు నియమించి, వారంట్లు ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చూడాలన్నారు. ఎగ్జిక్యూట్ అవ్వని నాన్ బెయిలబుల్ వారంట్ల లో వారికి ష్యూరిటీగా నిలిచిన వ్యక్తులను ఆయా కోర్టులో హాజరుపర్చాలని, వారిపై తదుపరి చర్యలు న్యాయ స్థానాలు తీసుకొనే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.



# సింగయ్య మృతిపై అనుమానాలు.. భార్య 'సంచలన' ఆరోపణలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ కార్యకర్త సింగయ్య మరణంపై తమకు అనుమానాలు ఉన్నట్లు ఆయన భార్య లూర్దు మేరి తెలిపారు. చిన్న చిన్న గాయాలకే ఆయన మరణించాడని తాము భావించడం లేదని, అంబులెన్స్ లో ఏదో జరిగిందని సందేహం వ్యక్తం చేశారు. పోలీసులు, ప్రభుత్వం నుంచి ఈ కేసుపై తమపై తీవ్ర ఒత్తిడి ఉందని ఆమె ఆరోపించారు. సుమారు 50 మంది లోకేశ్ అనుచరులు తమ ఇంటికి వచ్చి బెదిరించారని, తాము చెప్పినట్లు చెప్పాలని ఒత్తిడి చేశారని ఆమె పేర్కొన్నారు. మేము కూడా మీ కులస్థులమేనంటూ కాగితాలపై ఏదో రాసి తమపై ఒత్తిడి చేసినట్లు సంచలన ఆరోపణలు చేశారు లూర్దా మేరి.గత నెల 18న మాజీ సీఎం జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ కార్యకర్త సింగయ్య మరణించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి జగన్ కాన్వాయ్ కాదని ఒకసారి, ఆయన కాన్వాయ్ లోని ప్రైవేటు కారు అంటూ మరోసారి పోలీసులు ప్రకటనలు చేశారు. పర్యటన ముగిసిన రెండు రోజులుకు మాజీ సీఎం జగన్ కారు కిందే సింగయ్య పడిపోయిన దృశ్యాలతో వీడియో విడుదల చేశారు. దీంతో ఈ ఘటనపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరిగింది.సుమారు 15 రోజులపాటు ఈ వివాదం కొనసాగగా, పోలీసులు ప్రమాదానికి కారణమైన జగన్ కారు డ్రైవర్ రమణారెడ్డిపై కేసు నమోదు చేశారు. అంతేకాకుండా ప్రమాద సమయంలో కారులోనే ఉన్న మాజీ సీఎం జగన్ తోపాటు మాజీ మంత్రులు పేర్ని నాని, విడదల రజిని, మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, జగన్ పీఏ కేఎన్ఆర్ ను కూడా నిందితుల జాబితాలో చేర్చారు. దీనిపై మాజీ సీఎంతో సహా మిగిలిన నిందితులు హైకోర్టును ఆశ్రయించి తదుపరి చర్యలు తీసుకోకుండా ఉపశమనం పొందారు.ఈ పరిస్థితుల్లో సింగయ్య మరణంపై తమకు అనుమానాలు ఉన్నాయని ఆయన భార్య లూర్దామేరి ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. అంతేకాకుండా తమపై టీడీపీ యువనేత లోకేశ్ అనుచరులు ఒత్తిడి చేశారని ఆమె చెబుతున్నారు. తమను మాజీ సీఎం జగన్ మాత్రమే ఆదుకున్నారని ఆమె వ్యాఖ్యానించారు. దీంతో ఈ వివాదం మలుపు తిరిగినట్లు భావిస్తున్నారు.

# లేటెస్ట్ అప్ డేట్.. వంశీ సేఫ్.. ఇక, ఇంటికే!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి అన్ని వైపుల నుంచి ఊరట లభించింది. నాలుగు కేసులు దాఖలు కాగా.. వాటన్నింటికీ బెయిల్ లభించింది. అయితే.. మూడో కేసులో అంటే.. గన్నవరంలో మైనింగ్ అక్రమాలకు పాల్పడ్డారని నమోదైన కేసులో స్థానిక కోర్టు బెయిల్ ఇచ్చినా.. ప్రభుత్వం మాత్రం దీనిని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు గతంలో హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేసేందుకు నిరాకరించింది. అదేవిధంగా ఈ కేసులోనే సీతామహాలక్ష్మి అనే మహిళ కూడా ఇంప్లీడ్ అయ్యారు. తన స్థలాన్ని వంశీ అను చరులు కబ్జా చేశారని ఆమె కేసు పెట్టారు. దీనిపై గన్నవరం పోలీసులు.. కేసు కట్టారు. అయితే.. దీనిని క్రిమినల్ కేసుగా పేర్కొన్నారు. దీనిలోనూ బెయిల్ వచ్చింది. అయితే.. ఈ బెయిల్ను రద్దు చేయాలని కోరుతూ.. సీతామహాలక్ష్మి కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపైనా విచారణ చేసిన కోర్టు.. అసలు సివిల్ కేసులో పోలీసులకు పనేంటని ప్రశ్నించింది.అంతేకాదు.. సివిల్ కేసును క్రిమినల్ కేసుగా మార్చే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో వంశీ బెయిల్‌ను రద్దు చేయడానికి నిరాకరించింది. ఇలా.. మొత్తంగా అన్ని కేసుల్లోనూ వల్లభ నేనికిబెయిల్ లభించింది. దీంతో ఆయనను బుధవారం జైలు నుంచి పంపించనున్నారు. ఇదిలావుంటే.. గన్నవరంలో సంబరాలు చేసేందుకు కార్యకర్తలు ఏ ర్పాట్లు చేస్తున్నారు. అయితే.. వీటిని పోలీసులు అడ్డుకున్నారు. ఎ లాంటి సంబరాలకు అనుమతులు లేవని పేర్కొన్నారు.

# తెలంగాణలో చంద్రబాబు కోవర్టులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాలు మరోసారి వాడివేడిగా మారాయి. ముఖ్యంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆయన చేసిన ఆరోపణలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

### చంద్రబాబు కోవర్టుల పాత్రపై ఆరోపణలు

ప్రాజెక్టుల వెనుక చంద్రబాబు కోవర్టుల పాత్ర ఉందని అనిరుధ్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. "బనకచర్ల విషయంలో ఒక ఎమ్మెల్యేగా నేను ఓ సూచన చేస్తున్నాను. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్న లెటర్లు రాసుడు కాదు. అసలు విషయం ఏమిటంటే.. చంద్రబాబు కోవర్టులు తెలంగాణలో ఉన్నారు. వారే ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్డు కాంట్రాక్టులు చూస్తున్నారు" అంటూ మండిపడ్డారు.

ఈ కోవర్టులకు కరెంట్ కనెక్షన్, నీటి కనెక్షన్ కట్ చేయాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఆయన సూచించారు. "వాళ్లే చంద్రబాబుని కలిసి బనకచర్ల ప్రాజెక్టు పై స్టే తెప్పిస్తారు. మంచిగా మాట్లాడితే ఆంధ్రవాళ్లు వినరు" అని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

### రాజకీయ దుమారం, భిన్నాభిప్రాయాలు

ఇటీవలి కాలంలో తెలంగాణలో పాలన, ప్రాజెక్టుల అమలులో అనేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో అనిరుధ్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు వివాదానికి దారితీసే అవకాశం ఉంది. గతంలో కూడా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులపై రాజకీయ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, తాజా వ్యాఖ్యలు కొత్త దుమారాన్ని రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలు ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా పంచుకోబడుతూ భిన్నాభిప్రాయాలకు తావిస్తున్నాయి. తెలంగాణ-ఆంధ్ర సంబంధాల విషయంలో మరోసారి ఉత్కంఠ పరిస్థితులు నెలకొనవచ్చన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో వ్యక్తమవుతోంది.

### ప్రభుత్వ స్పందనపై డిమాండ్లు

మొత్తానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అధికారిక స్థాయిలోనూ, విపక్షాల స్థాయిలోనూ స్పందన కోరుకుంటున్నాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం ప్రగతివంతమైన క్లారిటీ ఇవ్వాలన్న డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మలుపు తిరుగుతాయో చూడాలి.

# 2029 ఎన్నికలు : సీబీఎన్ Vs జగన్.. AI చెబుతుంది ఇదే..





**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో ఎన్నికలు ముగిసి ఏడాది మాత్రమే అయింది. ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. అయితే జమిలి ఎన్నికల ప్రచారంతో ఎన్నికలు ముందుగా జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రతిపక్ష నేత, మాజీ సీఎం జగన్ అంచనా వేస్తున్నారు. గత ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన ఆయన తన ఓటమికి ఈవీఎం గోల్ మాల్ అంటూ ఆరోపిస్తున్నారు. సుమారు 40 శాతం ఓటు బ్యాంకు ఉన్న వైసీపీకి కేవలం 11 సీట్లు రావడంపై జగన్, ఆయన పార్టీ నేతలు ఇప్పటికీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో 2029 ఎన్నికల్లో మళ్లీ గెలిచి అధికారం చేపట్టాలని ఇప్పటి నుంచే ప్రణాళిక రచిస్తున్నారు. ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. మరోవైపు అధికార కూటమి కూడా ప్రతిపక్షానికి 11 సీట్లు మాత్రమే వచ్చాయని అజాగ్రత్తగా ఉండొద్దని తన ఎమ్మెల్యేలను నిరంతరం అప్రమత్తం చేస్తూనే ఉంది. వచ్చే ఎన్నికలలో వరుసగా గెలిచి అధికారాన్ని సుస్థిరం చేసుకునేలా వ్యూహాలు రచిస్తోంది. ఇటీవల సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, ఆ తర్వాత టీడీపీ ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు టార్గెట్ 2029పై విస్పష్ట సంకేతాలు పంపారు. ఈ నేపథ్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వచ్చే ఎన్నికల నాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మధ్య పోటీ ఎలా ఉంటుందన్న ప్రశ్నకు ఆసక్తికర విశ్లేషణ తెలియజేసింది. 2024 ఎన్నికల్లో మూడు పార్టీల కూటమి ద్వారా సుమారు 55 శాతం ఓటు బ్యాంకు సాధించి ఘన విజయం సాధించింది. ఇందులో టీడీపీకి సొంతంగా 45.6 శాతం ఓటు షేరు సాధించింది. ఈ ప్రజామద్దతు నిలుపుకుని 2029 ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారని ఏఐ తెలియజేసింది. అంతేకాకుండా తమ అధికారాన్ని నిలుపుకునేందుకు మూడు పార్టీల కూటమి బలంగా ఉండాలని కోరుకుంటున్నారని, డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి సాధిస్తున్నామని ప్రచారం చేస్తున్నారని తెలిపింది. ముఖ్యంగా కేంద్రీకృత అభివృద్ధి అజెండాతోనే ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఏఐ విశ్లేషించింది. అదేసమయంలో ప్రతిపక్ష నేత జగన్ ఎస్సీ, ఎస్టీలతోపాటు తనకు ఉన్న 40 శాతం ఓటు బ్యాంకును నిలుపుకుని ఇతర వర్గాలను ఆకట్టుకునేలా ప్రణాళిక బద్ధంగా నడుస్తున్నారని ఏఐ తెలిపింది. 2029 ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తానన్న నమ్మకంతో ఉన్న జగన్ ముందుగా పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేసేలా అడుగులు వేస్తున్నారని అంచనా వేసింది. ఇక ఇరువురు నేతల బలాబలాలు, బలహీనతలపైనా ఏఐ ఆసక్తికర విశ్లేషణ తెలియజేసింది. 2024 ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై కొంత వ్యతిరేకత కనిపిస్తున్నా పట్టణ మధ్య తరగతి, అగ్రవర్ణాలు, ఓబీసీల మద్దతు చెక్కుచెదరలేదని అంచనా వేసింది. అదేవిధంగా కూటమి పాలన ద్వారా మౌలిక సదుపాయాలు కల్పన, సంక్షేమ పథకాలు ద్వారా గ్రామీణ పేదలు, ఎస్సీ, ఎస్టీలను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పింది. కూటమి భాగస్వామ్య పక్షాలు బీజేపీ, జనసేనతో సమన్వయం కొనసాగించడం కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును బలానికి కారణంగా చెబుతోంది. అదే సమయంలో వైసీపీలో జగన్ నాయకత్వంపై కేడర్ కు పూర్తి విశ్వాసం ఉండటం ఆయనకు బలం చేకూర్చుతోందని ఏఐ విశ్లేషించింది. అభివృద్ధి, పెట్టుబడుల సాధన, కొత్త ఉద్యోగాల సృష్టి వంటి అంశాలను ఎన్నికల ప్రచార అస్త్రాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు వాడుకునే అవకాశాలు ఉన్నాయని చెబుతున్న ఏఐ .. అదే విషయంలో జగన్ మాత్రం తనకు ఉన్న గ్రామీణ మద్దతుదారులు,

ఎస్సీ, ఎస్టీ ఓటు బ్యాంకుపైనే ఎక్కువ నమ్మకం పెట్టుకున్నారని తెలిపింది. అదేవిధంగా టీడీపీ పట్టణ పార్టీగా.. వైసీపీ గ్రామీణ పార్టీగా అభివర్ణించింది. మంచి వాగ్దాటి, గ్యారెంటీ హామీల అమలు, భాగస్వామ్య పక్షాలతో సంయుక్త పోరాటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధమవుతుండగా, జగన్ గ్రామ స్థాయి నుంచి పార్టీని పునః నిర్మించుకోడానికి జిల్లాల పర్యటనలు, పాదయాత్ర వంటి కార్యక్రమాలతో పార్టీని 2029 ఎన్నికలకు సిద్ధం చేయాలని చూస్తున్నారని ఏఐ విశ్లేషించింది.

# నిన్న 'మే డే' కాల్, నేడు 'డోంట్ సింక్' అలర్ట్... ఇది ఎందుకో తెలుసా?



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంతో ప్రపంచం మొత్తం ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న వారు 241 మంది, బయట పౌరులు 19 మంది మరణించారు. ఆ విమానం ప్రమాదానికి గురయ్యే సెకన్ల ముందు పైలెట్ల నుంచి ఏటీసీకి "మే డే" కాల్ వచ్చిన సంగతి తెలిసిందే.దీంతో... ఏమిటీ మే డే కాల్ అనే చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఇది విమానంలో సమస్య ఎదురైనప్పుడు పైలెట్ల నుంచి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కు వచ్చే కాల్. అయితే... ఆ ప్రమాదం జరిగిన 38 గంటల్లోనే మరో ఎయిరిండియా విమానం టెన్షన్ పెట్టింది. ఇందులో భాగంగా... జూన్ 14 తెల్లవారుజామున ఢిల్లీ నుండి బయలుదేరి వియన్నాకు వెళ్తున్న బోయింగ్ 777 విమానం స్టాల్ హెచ్చరికను అందుకుంది.అవును... జూన్ 14 తెల్లవారుజామున ఢిల్లీ నుండి బయలుదేరి వియన్నా విమానం ఒక్కసారిగా 900 అడుగుల మేర కిందికి దిగిపోయింది. దీంతో... విమానంలోని ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళన చెందారు. ఆ సమయంలో... గ్రౌండ్ ప్రాక్సిమిటీ వార్నింగ్ సిస్టమ్స్ (జీ.పీ.డబ్ల్యూ.ఎస్) నుంచి వార్నింగ్ సిగ్నల్ వెలువడింది.. అదే... "డోంట్ సింక్"! ఆ అలర్ట్ ఏమిటనేది ఇప్పుడు చూద్దామ్..!విమానం ల్యాండింగ్ సమయంలో లేదా భూమికి దగ్గరగా ఉన్నప్పుడల్లా మోడ్ – 1 హెచ్చరిస్తుంది. ఈ క్రమంలో వెలువడే ప్రారంభ హెచ్చరిక "సింక్ రేట్" (విమానం ఎత్తును కోల్పోయే రేటు) కాగా... విమానం పర్వతం పైకి లేదా నిటారుగా ఉన్న ప్రదేశాల మీదుగా ఎగురుతుంటే, అప్పుడు గ్రౌండ్ క్లియరెన్స్ వేగంగా తగ్గుతుంటే.. మోడ్ – 2 "పుల్ అప్" అని హెచ్చరిక జారీ అవుతుంది.ఇక... టేకాఫ్ తర్వాత పైలట్ లు సానుకూల ఆరోహణ రేటును నిర్వహించడానికి మోడ్ – 3 సహాయ పడుతుంది. ఇందులో భాగంగా... విమానం 1,000 అడుగులకు చేరుకున్న తర్వాత.. ఒక్కసారిగా ఎత్తు దిగడం ప్రారంభిస్తే సిస్టమ్ "డోంట్ సింక్" అనే హెచ్చరికను వినిపిస్తుంది. అదేవిధంగా... ల్యాండింగ్ గేర్ లేదా ఫ్లాప్ లు ల్యాండింగ్ కోసం సరిగ్గా కాన్ఫిగర్ చేయకపోతే మోడ్ – 4 హెచ్చరిస్తుంది.అంటే... విమానం చాలా వేగంగా కిందకు దిగుతున్నప్పుడు, ముఖ్యంగా భూమిని సమీపిస్తున్నప్పుడు లేదా భూమికి దగ్గరగా ఉన్నప్పుడు గ్రౌండ్ ప్రాక్సిమిటీ వార్నింగ్ సిస్టమ్ (జీ.పీ.డబ్ల్యూ.ఎస్) ద్వారా "డోంట్ సింక్" (మునిగిపోవద్దు) హెచ్చరికలు జారీ చేయబడతాయి. ఈ హెచ్చరికలు పైలట్ లకు ప్రమాదకరమైన పరిస్థితులను నివారించడానికి సహాయపడతాయి.కాగా... అత్యవసర ప్రమాద పరిస్థితిని ఎదుర్కొంటున్నామనే విషయాన్ని రేడియో కమ్యునికేషన్ ద్వారా సమీపంలోని ఏటీసీ కి తెలియజేయడానికి చేసేదాన్ని మేడే కాల్ అంటారనే సంగతి తెలిసిందే. అంటే... తాము ఆపదలో ఉన్నామని, తక్షణమే సాయం కావాలని విజ్ఞప్తి చేయడం అన్నమాట. ఎమర్జెన్సీ సమయాల్లో పైలెట్లు 'మేడే' అనే పదాన్ని మూడు సార్లు చెబుతారు!

# జగన్ నెల్లూరు పర్యటన రద్దు.. కారణం అదేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. 3వ తేదీ గురువారం జగన్ నెల్లూరు పర్యటనకు ముందుగా షెడ్యూల్ ఖరారైంది. ఈ పర్యటనలో భాగంగా ఆయన అక్రమ మైనింగు కేసులో అరెస్టు అయిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించాలని భావించారు. అయితే హెలీపాడ్ ఎంపిక విషయంలో వైసీపీ, పోలీసులకు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో జగన్ పర్యటన వాయిదా వేసుకున్నారు.

నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండులో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో ములాఖత్ అయ్యేందుకు జగన్ అనుమతి కోరారు. దీనికోసం జైలుకు సుమారు పది కిలోమీటర్ల దూరంలో హెలిపాడ్ ఏర్పాటుకు అక్కడి నుంచి ర్యాలీగా జైలుకు వచ్చేందుకు వైసీపీ నేతలు అనుమతి కోరారు. అయితే వైసీపీ వినతిని పరిశీలించిన పోలీసులు జగన్ వచ్చే హెలికాప్టర్ కోసం సెంట్రల్ జైలు సమీపంలో హెలిపాడ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

అయితే అక్కడ హెలిపాడ్ ఏర్పాటు చేయడం వల్ల జగన్ ప్రజలను కలిసే అవకాశం ఉండదని భావించిన వైసీపీ పోలీసుల ప్రతిపాదనను తిరస్కరించింది. అంతేకాకుండా హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉన్నాయని, తుప్పలు ఎక్కువగా ఉండటం, రోడ్డు వసతి లేకపోవడంతో పోలీసులు సూచించిన చోట హెలిపాడ్ నిర్మాణం సాధ్యం కాదని వైసీపీ చెబుతోంది. దీనిపై కోర్టుకు వెళ్లే ఆలోచన చేస్తోంది. జగన్ పర్యటనను అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసుల ద్వారా ప్రయత్నాలు చేస్తోందని వైసీపీ ఆరోపిస్తోంది.

తాము అధికారంలో ఉండగా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటనలు అడ్డుకున్నామా? అంటూ ప్రశ్నిస్తోంది. అయితే గత నెల 18న జగన్ పల్నాడు పర్యటనకు వెళ్లిన సమయంలో ముగ్గురు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలను దృష్టిలో పెట్టుకుని జగన్ పర్యటన ప్రశాంతంగా ముగిసేలా జైలుకు సమీపంలోనే హెలిపాడ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు పోలీసులు చెబుతున్నారు. దీంతో జగన్ నెల్లూరు పర్యటన మరోమారు అధికార, విపక్షాల మధ్య వాడివేడి మాటల యుద్ధానికి తెరలేపింది.

# బ్యాలన్స్ అదిరింది.. బ్యాటింగ్ డెప్త్ పెరిగింది: రెండో టెస్టుకు టీమిండియా ఆర్డర్ ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో బుధవారం (జూలై 2) ప్రారంభమైన తొలి టెస్టులో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగింది. ఈ మార్పులు భారత జట్టు సమతుల్యంగా ఉండేలా చేశాయి. ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి, స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్ తుది జట్టులో స్థానం సంపాదించారు. వర్క్ లోడ్ కారణంగా బుమ్రాకు ఈ మ్యాచ్ లో రెస్ట్ ఇచ్చారు. శార్దూల్ ఠాకూర్, సాయి సుదర్శన్ లపై వేటు పడింది. బర్మింగ్‌హామ్ వేదికగా ఎడ్జ్ బాస్టన్ స్టేడియంలో టీమిండియా చేసిన ఈ మూడు మార్పులు కలిసి వచ్చేవే. టీమిండియా ప్లేయింగ్ 11 లోకి వచ్చిన ముగ్గురు కూడా బ్యాటింగ్ తో పాటు బౌలింగ్ చేయగలరు.నితీష్ కుమార్ కు ఆస్ట్రేలియాలో సెంచరీ చేసిన రికార్డ్ ఉంది. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ స్వదేశంలో కీలక ఇన్నింగ్స్ లు ఆడి ఆకట్టుకున్నాడు. ఆకాష్ దీప్ సైతం చివర్లో బ్యాట్ ఝుళిపించగలడు. 9 వ స్థానం వరకు టీమిండియా బ్యాటింగ్ డెప్త్ బాగుంది. సాయి సుదర్శన్ స్థానంలో కరుణ్ నాయర్ రెండో టెస్టులో మూడో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. టాపార్డర్ లో బ్యాటింగ్ చేయగలిగే కరుణ్.. తనను తాను నిరూపించుకోవడానికి ఇది చక్కటి అవకాశం. 6, 7, 8 స్థానాల్లో నితీష్, జడేజా, సుందర్ బ్యాటింగ్ వలన బ్యాటింగ్ లైనప్ పటిష్టంగా కనిపిస్తుంది. అదే సమయంలో జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు.

లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టు రెండు ఇన్నింగ్స్ ల్లో భారత లోయర్ ఆర్డర్ విఫలమైంది. తొలి ఇన్నింగ్స్ లో చివరి 41 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. ఇక రెండో ఇన్నింగ్స్ లోనూ అదే పరిస్థితి. చివరి 31 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి మూల్యం చెల్లించుకుంది. తొలి ఇన్నింగ్స్ లో 600 పరుగులు భావించినా కనీసం 500 పరుగులు కూడా మన జట్టు చేయలేకపోయింది. రెండో ఇన్నింగ్స్ లో 450 పరుగుల ఆధిక్యం ఖాయమనుకుంటే అనూహ్యంగా కుప్పకూలారు. శార్దూల్ ఠాకూర్, కరుణ్ నాయర్, జడేజా కనీస స్థాయిలో బ్యాటింగ్ చేయలేకపోయారు. భారత పరాజయానికి ఇదే ప్రధాన కారణం. సెకండ్ టెస్టులో టీమిండియాకు ఆ సమస్య లేనట్టు కనిపిస్తుంది.

# జైశ్వాల్ హాఫ్ సెంచరీ.. తొలి సెషన్‌లో రెండు వికెట్లు కోల్పోయిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఎడ్జ్ బాస్టన్ టెస్టులో టీమిండియా మొదటి రోజు తొలి సెషన్ లో రాణించింది. ఓపెనర్ రాహుల్ విఫలమైనా.. కరుణ్ నాయర్, జైశ్వాల్ భాగస్వామ్యంతో భారత్ తొలి ఈ సెషన్ లో కోలుకుంది. జైశ్వాల్ హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. ఇంగ్లాండ్ రెండు కీలక వికెట్లు తీసి పర్వాలేదనిపించింది. దీంతో తొలి రోజు లంచ్ సమయానికి టీమిండియా 25 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. క్రీజ్ లో జైశ్వాల్ (62), కెప్టెన్ శుభమాన్ గిల్(1) ఉన్నారు. ఇంగ్లాండ్ బౌలర్లలో వోక్స్, కార్స్ తలో వికెట్ తీసుకున్నారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ ఇన్నింగ్స్ ను ఆచితూచి ఆరంభించింది. జైశ్వాల్ పరుగులు చేయడానికి ఇబ్బంది పడితే.. మరో ఎండ్ లో రాహుల్ పూర్తిగా డిఫెన్స్ కే పరిమితమయ్యాడు. మరోవైపు ఇంగ్లాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పరుగులు చేయనీయకుండా చేశారు. క్రీజ్ లో ఉన్నంత సేపు ఇబ్బంది పడిన రాహుల్ వోక్స్ చేతికి చిక్కాడు. 26 బంతుల్లో 2 పరుగులు చేసిన రాహుల్ వోక్స్ ఇన్ స్వింగ్ కు క్లీన్ బౌల్డయ్యాడు. ఈ దశలో కరుణ్, జైశ్వాల్ జట్టును ముందకు తీసుకెళ్లారు. ఇద్దరూ ఎలాంటి అనవసర షాట్స్ కు పోకుండా జాగ్రత్తగా ఆడారు. ముఖ్యంగా కరుణ్ నాయర్ ఇంగ్లాండ్ బౌలర్లపై ఎటాకింగ్ షాట్స్ ఆడుతూ ఒత్తిడిలోకి నెట్టాడు. ఈ క్రమంలో జైశ్వాల్ తన హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. రెండో వికెట్ కు 80 పరుగులు జోడించిన తర్వాత వీరి జోడీని కార్స్ విడగొట్టాడు. 31 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద కరుణ్ నాయర్.. కార్స్ బౌలింగ్ లో స్లిప్ లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. గిల్ తో కలిసి జైశ్వాల్ లంచ్ వరకు మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు.

# వారం రోజులు రెస్ట్ ఇచ్చి పక్కన పెట్టారు.. టీమిండియాపై రవిశాస్త్రి ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు అనుకున్నట్టుగానే తుది జట్టులో స్థానం దక్కలేదు. ముందు నుంచి అనుకున్న ప్రకారం వర్క్ లోడ్ కారణంగా బుమ్రాకు రెండో రెస్ట్ లో రెస్ట్ ఇచ్చారు. బుమ్రా స్థానంలో ఫాస్ట్ బౌలర్ ఆకాష్ దీప్ కు స్థానం దక్కింది. పని భారం కారణంగా సిరీస్‌కు ముందే బుమ్రా సిరీస్?లోని ఏవైనా మూడు మ్యాచులు మాత్రమే ఆడుతాడని.. మిగిలిన రెండు మ్యాచ్ ల్లో అతడి సేవలు కోల్పోతామని గిల్ రెండో టెస్టుకు ముందు క్లారిటీ ఇచ్చాడు. మ్యాచ్ కు ముందు వరకు రెండో టెస్టులో బుమ్రా ఆడతాడా లేదా అనే విషయంలో సందిగ్ధత నెలకొంది. టాస్ తర్వాత గిల్ మాట్లాడుతూ బుమ్రాకు రెస్ట్ ఇచ్చాము అని చెప్పడంతో ఈ స్టార్ పేసర్ లేకుండానే భారత జట్టు రెండో టెస్ట్ ఆడుతుంది. బుమ్రా రెండో టెస్టులో లేకపోవడంపై టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తన అసంతృప్తి వ్యక్తం చేసాడు. రెండో టెస్టుకు బుమ్రాను తీసుకోవాల్సిందిగా చెప్పుకొచ్చాడు. “వరల్డ్ బెస్ట్ టెస్ట్ బౌలర్ కు వారం రోజులు రెస్ట్ ఇచ్చి రెండో టెస్ట్ ఆడకుండా చేశారు. బుమ్రా జట్టులో లేకపోవడం నమ్మడానికి చాలా కష్టంగా ఉంది. టీమిండియా చేసిన ఈ పని నన్ను నిరాశకు గురి చేసింది”. అని శాస్త్రి అన్నాడు. లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో బుమ్రా ఆడాడు. ఈ మ్యాచులో ఈ పేసర్ చెలరేగి తొలి ఇన్నింగ్స్ లో ఐదు పడగొట్టిన టీమిండియాకు ఓటమి తప్పలేదు. రెండో టెస్టులో టీమిండియా ఖచ్చితంగా గెలవాల్సిన టెస్టులో బుమ్రా ఆడతాడని ప్రచారం జరిగినా అతనికి రెస్ట్ ఇవ్వడం జరిగింది. ఐదు మ్యాచుల సిరీసులో తొలి టెస్ట్ ఆడిన బుమ్రా.. మిలిగిన నాలుగింట్లో ఏవైనా రెండు టెస్టుల మాత్రమే ఆడనున్నాడు. 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా మూడో టెస్ట్ ఐకానిక్ లార్డ్స్ లో జరగనుంది. ఈ మ్యాచ్ లో బుమ్రా ఆడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్ విషయానికి వస్తే.. తొలి రోజు లంచ్ సమయానికి టీమిండియా 25 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. క్రీజ్ లో జైశ్వాల్ (62), కెప్టెన్ శుభమాన్ గిల్(1) ఉన్నారు. ఇంగ్లాండ్ బౌలర్లలో వోక్స్, కార్స్ తలో వికెట్ తీసుకున్నారు. జైశ్వాల్ హాఫ్ సెంచరీతో రాణించగా.. కరుణ్ నాయర్ 31 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. రాహుల్ కేవలం 2 పరుగులే చేసి నిరాశపరిచాడు.



ఇనాయా సుల్తానా ప్రకాశవంతమైన పసుపు చీరలో కొత్త చిత్రాన్ని షేర్ చేసింది

# కొత్త పెళ్లి కొడుకు ఇబ్బంది పడకుండా ఇంటిపక్కనే!

ఇటీవలే అక్కినేని అఖిల్ ధాంపత్య జీవితంలో కి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. ముంబైకి చెందిన జైనబ్ రవ్జీని వివాహం చేసుకుని ఓ ఇంటి వాడయ్యాడు. వివాహం ఎంతో నిరాడంబరంగా జరిగింది. అక్కి నేని కుటుంబం తమ ఇంట్లోనే వివాహం జరిపించింది. అటుపై అఖిల్-జైనబ్ దంపతులు కొన్ని రోజుల పాటు హనీమూన్ కి వెళ్లి తిరిగొచ్చారు. అనంతరం అఖిల్ పెద్దగా గ్యాప్ తీసుకోకుండాని సినిమా షూటింగ్ షురూ చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అఖిల్ హీరోగా లెనిన్ చిత్రం తె రకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ షూటింగ్ కూడా అన్నపూర్ణ స్టూడియో లోనే జరగడం విశేషం. అఖిల్ విదేశాల నుంచి తిరిగొచ్చిన తర్వాత పెద్దగా మరోచోటకి ప్రయాణం చేయకుండానే సొంత స్టూడియోలోనే షూటింగ్ జరగడంతో హాజరవుతున్నాడు. ఇప్పటికే షూటింగ్ కొంత భాగం పూర్తయిన సంగతి తెలిసిందే. ఇంతలోనే పెళ్లికి ముహూర్తం పెట్టడంతో కొన్ని రోజులగా ఆ పనుల్లోనే పడిపోయాడు.దీంతో - లెనిన్ - షూటింగ్ అకిల్ ఏకుండా జరుగుతుంది.ఈ సమయంలో అఖిల్ లేని సన్నివేశాలు చిత్రీక రించారు. తాజా షెడ్యూల్ లో అఖిల్ పాల్గొనడంతో షూటింగ్ వేగం పుంజుకుంది. వీలైనంత త్వరగా ఈ షెడ్యూల్ పూర్తి చేయాలని చూస్తున్నారు. అటుపై విదేశాల్లో కొంత పార్ట్ షూట్ చేయాల్సి ఉందిట. దానికి సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.

ఈ సినిమా అనంతరం అఖిల్ మరో భారీ ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఓ స్టార్ డైరెక్టర్ నే రంగంలోకి దించుతున్నట్లు అక్కినేని కాంపౌండ్ వర్గాల నుంచి లీకైంది. పెళ్లైన నేపథ్యంలో ఆ సెంటిమెంట్ కూడా కలిసొస్తుందని అకిల్ కాన్ఫిడెంట్ గా ముందుకెళ్తున్నట్లు కనిపిస్తుంది.



ప్రియాంక జవాల్కర్ వీకెండ్ మూడ్ క్యాజువల్ క్లిక్‌లతో నిండిపోయింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com